ANDHRA BHOOMI
SECUNDERABAD
Phone No 74003

ఉదయం ★★

Regd. A-394

ఆంధ్రభూమి ప్రకటన రేట్లు

క్యాజువల్ 99 అం॥ వరకు		
కంట్రాక్టు	కాలం అం. 18	4-00
	(100 అం 12 నెలలు ,,	3-00
కంపెనీల టెండర్లు, కోర్టు నోటీసులు	,,	6-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు	,,	4-00

ఆంధ్రభూమి

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

110049

ఆంధ్రభూమి చందా రేట్లు

	పోస్టుద్వారా	స్థానికంగా
సంవత్సరానికి	రు. 28-00	రు. 23-00
అర్ధ సంవత్సరానికి	రు. 15-00	రు. 12-00
మూడు నెలలకు	రు. 8-00	రు. 6-25
నెలకు	రు 2-85	రు 2-25

సంపుటి: 1 సంచిక: 159 :: సికిందరాబాద్, 11-3-1961 శనివారం :: 4 పేజీలు: 7 నయాపైసలు

లావోస్ విభేదాల పరిష్కారానికి అఖిలపక్ష సమావేశం

ఫామీ నోసవాన్, సౌవన్నఫామాల సంయుక్త ప్రకటన

సహకార వ్యవస్థాలోపాలు సర్దుబాటుచేస్తూ సమగ్ర శాసనం

శాసనసభలో బడ్జెటు చర్చలో మంత్రి చంద్రమౌళి ప్రకటన

(ఆంధ్ర భూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 10

సహకార వ్యవస్థలోని లోపాలను చాలా మటుకు సర్దుబాటు చేసే సమగ్ర శాసనం ప్రతి సిద్ధమైందని సహకార శాఖ మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి నేడు విధాన సభలో ప్రకటించారు.

సహకార సంఘాల రిజిస్ట్రారు తీరుల నిర్వాహణలో తాను వ్యక్తిగతంగా ఎటువంటి పక్షపాతినీ చేపడం జరగలేదని వివరించారు.

సహకారశాఖ పద్దుపైజరుగుతున్న చర్చలో సభ్యులు నేడు మధ్య మధ్య అనేక ప్రశ్నలను పురిపించారు తన శాఖపద్దులపై జరిగిన చర్చ లకు శ్రీ చంద్రమౌళి సమాధానం చెపుతూ సమర్పలలో తొందరపాటు చూపక [illegible] అయన సభ్యులకు విజ్ఞప్తి [illegible] నాయకుడు మించడంలో పక్షపాత ధోరణిని [illegible] సూచించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ శ్రీ యల్లమందారెడ్డి ప్రభు [illegible] సభ 102 - 17 ఓట్లతో [illegible] తీర్మానం [illegible] ఓడించింది.

[illegible] సహకారసంఘాల వ్యవహారాలలో [illegible]

అనంతరం సహకార శాఖకు సంబంధించిన 184 78, 800 రూపాయల పద్దులనుసభఆమోదించింది సభ్యులు ప్రతిపాదించిన సుమారు 100 సవరణలను సభతిరస్కరించినది.

ప్రభుత్వం నిరంకుశధోరణిని, వక్రమంగా ఎన్నికలు జరిగిన సహకార సంఘాలను రాజకీయ విభేదాలపాలుగా రద్దుచెయ్యడాన్ని, కొత్త సంఘాలకు డైరెక్టర్లను నియమించడాన్ని తీవ్రంగా నిరసిస్తూ శ్రీ యల్లమందారెడ్డి ప్రభు [illegible] తీర్మానాన్ని కూడా సభ 107 - 18 ఓట్లతో నిరాకరించింది.

సహకారశాఖ కార్యకలాపాలకు అనేక ఇతరశాఖలతో సంబంధాలు ఉన్నందువల్ల జాప్యానికి సావకాశం ఉన్నదని, అందువల్ల ఈ శాఖ కార్యకలాపాలను విమర్శించడంలో తొందరపాటు తగదని మంత్రి తన సమాధానంలో [illegible] ప్రకటించారు. ఖచ్చితమైన అభివృద్ధి సహకారశాఖలో సహకార సంఘాలకు ఇచ్చిన ప్రధాన స్థానం దృష్ట్యా అనేక కొత్తసంఘాలు ఏర్పడుతున్నాయనీ, వీటిని రిజిస్టరు చెయ్యడంలో కొంత ఆలస్యం అవుతున్నమాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. ఈ ఒత్తిడి దృష్ట్యా ఈ ఉద్యమంలో ప్రమాణాలను కాపాడడం కష్టంగానే ఉన్నా, ఈ ఉద్యమాన్ని స్వార్థపరులు వినియోగించకుండా ఉండడానికి తగు చర్యలు తీసుకొనబడుతున్నాయని ఆయన వివరించారు.

ప్రస్తుతం ఉన్న సహకార చట్టాలకు ఐదులుగా తమలుచేయనున్న చట్టం బిల్లుముసాయిదా సిద్ధమైనదనీ, ఈ బిల్లు అమలుకాగానే ప్రస్తుతం ఉన్న చిక్కులు తొలగిపోగలవనీ, రిజిష్టరైన ప్రతి సహకార సంఘం ఏదో ఒక కేంద్ర సంఘానికి అనుబంధంగా ఉండాలన్నదియీ బిల్లు నిబంధనలలో ప్రధానమైనదనీ ఆయన అన్నారు. విక్రయసంఘాలు అన్ని రకాల వస్తువుల వ్యాపారాన్ని నిర్వహించడంపై నిషేధం ఏదీ లేకపోయినా తగినంత జాగ్రత్త తీసుకొనడం అవసరమని ఆయన వెల్లడించారు.

తెలంగాణా ధాన్యం బ్యాంకులు

తెలంగాణాలోని అనేక ధాన్యం

(మిగతా 4వ పేజీలో)

మంత్రి తొక్కాన్ని నిరసిస్తూ స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ బి.సిట్టి అప్పారావు ప్రతిపాదించిన కోత తీర్మానాన్ని కూడా సభ 104 - 17 ఓట్లతో ఓడించింది

వ్యవసాయ కార్మిక సహకార సంఘాలకు రుణాలను ఇవ్వడానికి నిరాకరించిన కేంద్ర సహకార బ్యాంకులపై తగు చర్యను తీసుకొనడంలో ప్రభుత్వం విఫలమైనందుకు శ్రీ స్వర్ణమయ్య ప్రతిపాదించిన కోతతీర్మానాన్ని కూడా సభ 107 - 18 ఓట్లతో నిరాకరించింది.

సహకారశాఖ కార్యకలాపాలకు అనేక ఇతరశాఖలతో సంబంధాలు ఉన్నందువల్ల జాప్యానికి సావకాశం ఉన్నదని, అందువల్ల ఈ శాఖ కార్యకలాపాలను విమర్శించడంలో తొందరపాటు తగదని మంత్రి తన సమాధానంలో [illegible] ప్రకటించారు. ఖచ్చితమైన అభివృద్ధి సహకారశాఖలో సహకార సంఘాలకు ఇచ్చిన ప్రధాన స్థానం దృష్ట్యా అనేక కొత్తసంఘాలు ఏర్పడుతున్నాయనీ, వీటిని రిజిస్టరు చెయ్యడంలో కొంత ఆలస్యం అవుతున్నమాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. ఈ ఒత్తిడి దృష్ట్యా ఈ ఉద్యమంలో ప్రమాణాలను కాపాడడం కష్టంగానే ఉన్నా, ఈ ఉద్యమాన్ని స్వార్థపరులు వినియోగించకుండా ఉండడానికి తగు చర్యలు తీసుకొనబడుతున్నాయని ఆయన వివరించారు.

ప్రస్తుతం ఉన్న సహకార చట్టాలకు ఐదులుగా తమలుచేయనున్న చట్టం బిల్లుముసాయిదా సిద్ధమైనదనీ, ఈ బిల్లు అమలుకాగానే ప్రస్తుతం ఉన్న చిక్కులు తొలగిపోగలవనీ, రిజిష్టరైన ప్రతి సహకార సంఘం ఏదో ఒక కేంద్ర సంఘానికి అనుబంధంగా ఉండాలన్నదియీ బిల్లు నిబంధనలలో ప్రధానమైనదనీ ఆయన అన్నారు. విక్రయసంఘాలు అన్ని రకాల వస్తువుల వ్యాపారాన్ని నిర్వహించడంపై నిషేధం ఏదీ లేకపోయినా తగినంత జాగ్రత్త తీసుకొనడం అవసరమని ఆయన వెల్లడించారు.

తెలంగాణా ధాన్యం బ్యాంకులు

తెలంగాణాలోని అనేక ధాన్యం

(మిగతా 4వ పేజీలో)

రాజకీయ బాధితులకు మంజూరైన బంజరుభూములు

శాసనమండలిలో వివరాల ప్రకటన

హైదరాబాదు, మార్చి 10

ఆంధ్రజిల్లాలలో 22,566 యకరాలు, తెలంగాణాలో 1684 యకరాల బంజరుభూమిని రాజకీయబాధితులకు ఇంతవరకు మంజూరుచేయటం జరిగిందని రాష్ట్ర శాసనమండలిలో ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి నేడు తెల్పారు.

అందులో 5014 గురు, తెలంగాణాలో 8987 గురు భూములకు దరఖాస్తులు పెట్టుకున్నారని. వారిలో ఆంధ్రలో 4175 గురికి, తెలంగాణాలో 197 గురికి యింతవరకు భూములు మంజూరు చేసినట్లు శ్రీ రంగారెడ్డి తెల్పారు.

ఆంధ్రలో భారత జాతీయోద్యమంలో పాల్గొన్నవారు రాజకీయ బాధితులుగా పరిగణింపబడగా, తెలంగాణాలో ఆ ఉద్యమాలలోనే గాక, హైదరాబాద్ స్టేటు కాంగ్రెసు యాజమాన్యాన నడిచిన ఉద్యమాలలో కష్టాలు అనుభవించిన వారు గూడా రాజకీయ బాధితులుగా పరిగణించబడుతున్నారు. అంతేగాని వివిధ రాజకీయ పార్టీలు ప్రారంభించిన ఉద్యమాలలో జైలు శిక్ష అనుభవించిన వారందరిని రాజకీయ బాధితులుగా గుర్తించటం లేదని శ్రీ రంగారెడ్డి వివరించారు

నక్కలపల్లిలో పొరపాటు సర్దుబాటు

మహబూబ్‌నగర్ జిల్లా నక్కలపల్లి గ్రామంలో ఒక కాంగ్రెసు కార్యకర్తను హత్య చేశారన్న అసత్య ఆరోపణపై పొరపాటుగా అరెస్టుచేసి నిర్బంధించినట్లున్నదని, తర్వాత హత్యగావించబడ్డాడన్న వ్యక్తి బ్రతికియున్నట్లు తెలియరాగానే, నిర్బంధితుల నందరిని విడుదల చేసినట్లు హోంశాఖ మంత్రి శ్రీ నరసింగరావు తెల్పారు ఈ వ్యవహారంలో కమ్యూనిస్టులపై కక్ష సాధించు కుందామనే ఉద్దేశ్యంతో కాంగ్రెసు వాదులు అసత్యారోపణలు గావించారనేది నిజమైనదని కూడా వారు తెల్పారు.

విశాఖపట్నానికి విమానయానం

విశాఖపట్నం, హైదరాబాదు నగరాల మధ్య విమాన సర్వీసు నడపాలని కోరుతున్నదని ఎయిర్‌లైన్సు కార్పొరేషన్ వారు ఆ సర్వీసును రద్దుచేయ తలపెట్టిన విషయం ప్రభుత్వానికి తెలుసునని పబ్లిక్ వర్క్సు మంత్రి తెల్పారు. నష్టపరిహారం కింద వివరాలంగాని, లేక పెట్రోలుపై అమ్మకంపన్ను రద్దు రూపేణా తోడ్పడటం గాని జరిగితే విమాన సర్వీసు నడపటానికి యిష్టపడుతూ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ సూచించిందనీ, ఆ విషయంప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని వారుతెల్పారు.

అల్లూరి సీతారామరాజు స్మారక చిహ్నం

ఆంధ్ర విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజుమీ మూడు స్మారక చిహ్నాలు నెలకొల్పడానికి రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తెల్పారు ఈ రంపా విప్లవ వీరుని స్వగ్రామం మోగల్లులో ఒక స్తూపం, భీమవరంలో ఒక సభా స్థలి, సీతారామరాజు వీరమరణ మందిన కృష్ణదేవరపల్లి గ్రామంలో ఒక విద్యానికేతనము, వైద్యాలయం నెలకొల్పుటకు నిశ్చయించినట్లు వారు తెల్పారు ఈ బహుళార్థ విద్యానికేతనం పథకానికి కేంద్ర సహాయం అర్థించగా, ఆ పథకాన్ని 1961 62లో చేర్చవలసిందిగా కేంద్రం సూచించిందన్నారు.

సీతారామరాజు జీవిత చరిత్రను రాష్ట్ర ప్రభుత్వం తెలుగులో ప్రచురించిందనీ, దాని హిందీ అనువాదాన్ని కూడా ప్రచురించటానికి సంకల్పించినట్లు ముఖ్యమంత్రి తెల్పారు.

ఎన్నికలు, తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుగురించి సమాలోచనలు

లావోస్ సమస్యా పరిష్కార మార్గం అన్వేషణకు లావోస్‌లోని వివిధ రాజకీయ పక్షాల నాయకుల సమావేశాన్ని ఏర్పాటు చేసేందుకు అంగీకరిస్తూమితవాద ప్రధాని జనరల్ ఫామీనోసవాన్ మాజీప్రధానిప్రిన్స్ సౌవన్న ఫామా లిరువురు ఒక సంయుక్త ప్రకటన గావించారు.

పోంఫెన్ (కాంబోయా) మార్చి 10

తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు, సాధారణ ఎన్నికల నిర్వహణకు సన్నాహాలు గురించి యీ అఖిల పక్ష సమావేశంలో సంప్రదింపులు జరుగుతాయి.

లావోస్ శాంతి జాతీయైక్యత నెలకొనటానికి తాటస్థ్య విధానమే సముచిత మార్గమని వారంగీకరించారు

ఉభయులు గూడా లావోస్‌లో విదేశ జోక్యాన్ని అంతమందింపజేయాలని వారు. లావోస్‌లో విదేశీజోక్యాన్ని దూరము, 'నిష్పాక్షిక మండలి' ఏర్పాటు చేయాలని గూడా వారు సూచించారు.

బదరీనాథ్ చైనా వారదా?

న్యూఢిల్లీ, మార్చి 10

అదిలో బదరీనాథ్ బౌద్ధ [illegible] మరీటూ, అతిగూడా చైనా దేశ [illegible] వాదాన్ని చైనా ప్రభుత్వం లేవదీసే అవకాశం ఉన్నదని లోక్ సభలో దేశ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి నేడొక ప్రశ్నకు యిచ్చిన లిఖితపూర్వక సమాధానంలో పేర్కొన్నారు. పైఅభిప్రాయాన్ని ఉత్తర ప్రదేశ్‌లోని గద్వాల్ జిల్లాకు చెందిన ఒక రాజకీయ పక్షంపై అభిప్రాయాన్ని వెలిబుచ్చినట్లు ప్రభుత్వానికి తెలిసిందనివారు సమాధానంలో పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్ జనాభా 3,59,77,999

:(o):

కేంద్రానికి వివరాలు పంపిన తొలిరాష్ట్రంగాఖ్యాతి

న్యూఢిల్లీ మార్చి 10

ఇవాల పేకరించిన జనాభా లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనసంఖ్య 3,59,77,999 అని నేడొక అధికార ప్రకటనలో పేర్కొన్నారు.

వీరిలో 1,81,75,849 మంది పురుషులు 1,77,82,150 మంది స్త్రీలు ఉన్నారు.

[illegible] మంది పురుషులకు [illegible] మంది స్త్రీలకు 104 [illegible] స్త్రీలున్నారు.

హైదరాబాదులో ప్రతి 100 మంది పురుషులకు 93 మంది స్త్రీలున్నారు

చదరపు మైలుకు జనసాంద్రత చదరపు మైలుకు 389 మంది.

రాష్ట్ర జనాభా 1951 కంటె 15.68 శాతం పెరిగింది సంవత్సరానికి 1.5 శాతం చొప్పున పెరిగింది

జనాభాలెక్కల సేకరణ పూర్తిచేసి కేంద్రానికి వివరాలు తెలిపిన రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి రాష్ట్రం.

సమితి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యత

పాత ఒప్పందాన్ని గుర్తుచేస్తూ కసవుబుకు హేమర్‌షెల్డ్ లేఖ

న్యూయార్క్, మార్చి 10

కాంగోలో సమితి కార్యకలాపాల విషయంలో గత సంవత్సరం జరిగిన ఒప్పందంపరంగా కాంగో ప్రభుత్వం నిర్వర్తించవలసిన బాధ్యతలను కాంగో అధ్యక్షుడు కసవుబుకు గుర్తుచేస్తూ సమితి సమితి కార్యదర్శి హేమర్‌షెల్డు మరో లేఖను వ్రాశారు.

సమితి కాంగో బలగాల సంఖ్యం ఈ లేఖాంశాలను గురించి చర్చించింది. కాంగోలో సమితి సిబ్బంది రాకపోకల స్వేచ్ఛ, భద్రతా మండలి తీర్మానాలదృష్ట్యా కాంగో ప్రభుత్వం బాధ్యతలు మొదలైన వాటిని హేమర్‌షెల్డ్ యీ లేఖలో పేర్కొన్నారట.

తనరివే సమావేశం నిర్ణయాలు

తనరివే(మడగాస్కర్) మార్చి 10

చట్టబద్ధంగానూ, స్వాధీనాధికారం దృష్ట్యా కాని ప్రస్తుతం కాంగోలోఏర్పడినరాష్ట్రాలను తాముగుర్తించినట్లు లుమంబా ప్రతికూలురైన నాయకులు ఇక్కడ జరిపిన సమావేశంలో ప్రకటించారు కొత్తరాష్ట్రాల నిర్మాణ విషయం ఎలిజబెత్‌విల్లీలో త్వరలో జరగనున్న మరో సమావేశంలో పరిశీలించబడుతుందని యీ సమావేశానంతరం విడుదలైన ఒకప్రకటనలో పేర్కొనబడింది

శ్రీ రాజా కాంగో ప్రయాణం

బొంబాయి, మార్చి 10

కాంగోలోని భారత పోరాట దళం సేనానిగా నియమింపబడ్డ బిగ్రేడియర్ కె. ఎ యస్ రాజా డిల్లీనుండి రోమ్ మీదుగా లియోపాల్డ్‌విల్లీ చేరారు.

యాంత్రిక వ్యవసాయ క్షేత్రాలు లాభదాయకం

దామ్లై సంఘం సిఫార్సు

న్యూఢిల్లీ, మార్చి 10

పెద్ద యాంత్రిక వ్యవసాయ క్షేత్రాలను స్థాపించి, నిర్వహించడం లాభదాయకం కాగలదని దామ్లే సంఘం కేంద్రానికి సమర్పించిన నివేదికలో నేడు పేర్కొన్నది.

నూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రం పెంటి దానికి నీటి సరఫరాను అవిచ్ఛిన్నంగా అందజేయ గలిగినట్లయితే పెట్టుబడిపై 6 శాతం ప్రతిఫలంగా రాబడం సంభవమని ఈ సంఘం సూచించింది. 4, 5 సంవత్సరాలకు ఒక సంవత్సరంలో ఎంతలు దెబ్బతింటాయని అంచనావేసినా ఈ వ్యవసాయ క్షేత్రాలపై పెట్టే పెట్టుబడిని 16 నుంచి 20 సంవత్సరాలలో రాబట్టుకొనడం సాధ్యమన్న అభిప్రాయాన్ని ఈ సంఘం వ్యక్తం చేసినది.

కేంద్ర వ్యవసాయ శాఖ కార్యదర్శి శ్రీ దామ్లే అధ్యక్షతను 1959 ఆగస్టులో కేంద్రం ఈ సంఘాన్ని ఏర్పాటుచేసి దేశంలో యాంత్రిక వ్యవసాయ క్షేత్రాల ఏర్పాటుకుగల అవకాశాలను పరిశీలించమని కోరింది. యాంత్రిక వ్యవసాయ క్షేత్రాల స్థాపనకై రాష్ట్ర ప్రభుత్వాలు చేసిన 15 ప్రతిపాదనలను ఈ సంఘం పరిశీలించి వ్యక్తులకు నూరత్‌ఘర్ సమీపంలోని తెస్సర్ వద్ద ఒక క్షేత్రాన్ని స్థాపించాలని మాత్రం సిఫార్సు చేసింది.

దేశ కాల పరిస్థితుల ననుసరించి వర్తకులు వ్యవహరించాలి

ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య ఐదవమహాసభలో శ్రీ కె. ఆర్. కృష్ణయ్యశెట్టి అధ్యక్షోపన్యాసం

జనగామ, మార్చి 11

"ఈ మహాసభ కేవలము ధనికవర్గమునకుగాని, పెద్దవారికిగాని చెందినది కాదు. ధనిక,నిర్ధన,పెద్ద, చిన్న భేదములేక యావన్మంది వైశ్యసోదరులు మనజాతి అభ్యుదయమునకు కృషి సలుపారు." అని ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య ఐదవమహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ కె. ఆర్. కృష్ణయ్యశెట్టి తన ప్రసంగంలో సలహా ఇచ్చారు.

శ్రీ చండ నరసింహారాములు శ్రేష్ఠి స్వాగతంచెప్పారు.

'జనగామ గ్రామము చరిత్ర ప్రసిద్ధిగాంచిన ఓరుగల్లు జిల్లాలో ఒక జాలూకా. ఎన్నియో మహా పుణ్యక్షేత్రములమధ్య వ్యాపారస్థలముగా విరాజిల్లుచున్నది దీనికి తూర్పున సమీపంలో 20 మైళ్ళలో శ్రీ పోతనామాత్యుని జన్మస్థలము దానికి సమీపమున శైవారాధ్య సోమనాథుని పాలకుర్తి గలదు. దక్షిణదిశగా సమీపంలో 8 మైళ్ళలో జీడికంటి కోదండరామాలయము గలదు పడమర దక్షిణ రాశియనబడు సోమేశ్వరాలయము, జైనులకు ప్రతిపాత్రమయిన జైనమందిరము, ఉత్తరపక్షవర్తులు, దేవస్థానములు లోటిలింగములు కలిగిన కొలనుపాక క్షేత్రములకలదు అదే పడమటి దిశన శ్రీ యాదగిరి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రము కలదు, ఇట్టి కేంద్రమయిన జనగామలో యీ మహాసభ జరుగుతున్నందుకు, ఇక్కడికి విచ్చేసిన మీ అందరిని ఆహ్వానించకలిగినందులకు నేనెంతో ఆనందిస్తున్నానని' శ్రీ నరసింహారాములు శ్రేష్ఠి తన స్వాగతోపన్యాసంలో అన్నారు.

అధ్యక్షోపన్యాసం

తరువాత హైదరాబాద్‌వాస్తవ్యులు సెషన్సుజడ్జి, ఇన్‌కంటాక్సులిటిగేషన్సు రెస్పు ట్రిబ్యునల్ మాజీ సభ్యులు అయిన శ్రీ కె ఆర్ కృష్ణయ్యశెట్టి తన అధ్యక్షోపన్యాసంలో భారత దేశపు ప్రస్తుత పరిస్థితులలో వైశ్యులు తమ బాధ్యతలను గుర్తించి వ్యవహరించాలన్నారు ఒకవైపున పాకిస్తాను, ఉత్తరపు వైపున చైనా దేశానికి కంటకు పరిణితులు కల్పిస్తున్నాయి. అక్కడక్కడ స్వదేశంలో జాతీయ కలహాలు రేకుత్తున్నాయి ఈ సందర్భంలో మనమం మన బాధ్యతలను గుర్తెరిగి ప్రవర్తించాలి అన్నారు శ్రీ కృష్ణయ్యశెట్టి

బాలుర విద్యక్కుగాను నిర్మించిన హాస్టల్సును సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ప్రభుత్వ వ్యాపారంవల్ల వర్తకులు వ్యాపారము నన్నగిల్లుతున్నదనీ, దీనికి ప్రత్యామ్నాయ మార్గం కనిపెట్టాలని ప్రబోధించు.

"ప్రభుత్వం బ్యాంకుల నన్నిటిని జాతీయం చేయసంకల్పించిఉన్నారు కొన్ని సంవత్సరాల లోపునే అనేక బ్యాంకులు పెద్దవానితో చేరిపోతాయి. దీనివలన పెట్టుబడి దారులకు, వాటాదారులకులాభిస్తుంది. దేశానికి ఆర్థికస్థోమతు హెచ్చుతుంది. వైశ్యులు నడుపుతున్న బ్యాంకులు కొన్ని ఉన్నాయి వీనినన్నిటిని కలిపి నడిపిన దక్షిణ భారతదేశ మందు ఒక అత్యుత్తమ బ్యాంకు స్థాపితము కాగలదు"అని సూచించారు అధ్యక్షుడు తన ప్రసంగంలో, అంతకు పూర్వం శ్రీ గుండ రాములు శ్రేష్ఠి జాతీయ పతాకావిష్కరణ చేశారు. శ్రీ మాలి అంజయ్య వానిని వతాకోత్సవము జరిపారు.

అహమదాబాదు, మార్చి 10

అహమదాబాదులోని పశ్చిమాంతంలో పన్నెండున్నరలక్షల ఖర్చుతో టాగోరు నాటకశాలనిర్మించడానికి గుజరాతు రాష్ట్ర టాగోరు శతజయంత్యుత్సవ సమితి వారు ఒక పథకాన్ని ఆమోదించారు.

త్వరలో కాశ్మీర్ సమస్యా పరిష్కారం

అవసరమని అయూబ్‌ఖాన్ వివరణ

లండన్, మార్చి 10.

వీలయినంత త్వరలో కాశ్మీర్‌సమస్యలు పరిష్కరించవలసిన అవసరం కారణం ఉన్నదని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ నేడిక్కడ [illegible] ఇండియా. పాకిస్తాన్ రెండు [illegible] సమాయత్తమై ఉండవలెను. తమ్తమ్మంచుతల్లు ఉభయ [illegible] దేశాలకూ విపరీత వ్యయమౌతున్నదనీ అయనఅన్నారు పరిష్కారం అన్నది జరిగితే ఉభయులకు సంతృప్తికరంగా ఉండజాలదని అయన అన్నారు. ఈ సమస్యను అపరిష్కృతంగా ఉంచడం అన్నది బచ్చికంగాజరగలేదనీ, ఈసమస్యలో ప్రజల జీవితానికి సన్నిహిత సంబంధం ఉన్నందువల్ల వారు దానిని విమర్శించజాలరనీ అయన అన్నారు.

క్రుష్చెవ్‌కు కెన్నెడీ లేఖ

అమెరికా రాయబారిచే సమర్పణ

మాస్కో, మార్చి 10

రష్యాప్రధాని శ్రీ క్రుష్చేవ్‌కు అమెరికా అధ్యక్షుడు శ్రీ కెన్నెడీ వ్రాసిన ఒక ప్రత్యేక లేఖను మాస్కో అమెరికా రాయబారి నిన్న నోవోసి బిర్స్కు వెళ్ళి అందజేశారు.

గతవారం లోనే ఈలేఖ ఇవతి అమెరికా రాయబారి శ్రీ వి వెలిక్ థాంపన్‌కు చేరింది. ఈ లేఖను స్వీకరించడానికి ఏరోజైనా ఏ చోటనైనా ఏర్పాటుచేయవలసిందని శ్రీ థాంపన్ ప్రకటించారు.

శ్రీ క్రుష్చేవ్ [illegible] వచ్చి ఈ లేఖ [illegible] శ్రీ థాంపన్ [illegible] చిర్నా [illegible] నందింపజేశారు. తిరిగి రాగానే విలేకరులకు తమ చర్చలలోని కెన్నెడీ వ్రాసిన లేఖాంశాలను వెల్లడించ నిరాకరించారు.

శ్రీ లివెలిన్ థాంపన్ మాస్కోకు తిరిగిరాగానే తమ రాయబార కార్యాలయానికివెళ్ళి తమ చర్చలను గురించి వాషింగ్టన్‌కు నివేదించి మన్నట్లుమాత్రమే చెప్పారు

విధాన సభ ప్రశ్నోత్తరాలు:

తుంగభద్రపై కాజ్‌వే నిర్మాణం, రాజధానికి పిచ్చాసుపత్రి

హైదరాబాద్, మార్చి 10

మంత్రాలయంవద్ద తుంగభద్రానదిపై కేంద్రప్రభుత్వమే ఖర్చు

సంతా భరించి "కాజ్‌వే"ను నిర్మించాలని రాష్ట్రప్రభుత్వం కోరిందని, కేంద్రంనుంచి సమాధానంకోసం ఎదురుచూస్తున్నదని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు నేడు విధానసభలో వెల్లడించారు.

అరిక ప్రాధాన్యత దృష్ట్యా అంతర్రాష్ట్రీయ రోడ్డునిర్మాణానికి పూనుకోవలసినదిగా కూడా కేంద్రాన్ని కోరామని, సమాధానంకోసం ఎదురుచూస్తున్నామనికూడా శ్రీ అల్లూరి చెప్పారు.

కృష్ణ, తుంగభద్రల మధ్య జాతీయ రహదారి

శ్రీ కె సత్యారెడ్డి ప్రశ్నకు జవాబిస్తూ పబ్లిక్‌వర్క్సు మంత్రి కృష్ణా తుంగభద్రా నదులమధ్య రోడ్డు నిర్మాణం కొనసాగుతున్నదని ఏప్రిల్ నాటికి ఈ పని పూర్తి కాగలదని భావిస్తున్నామని తెలియజేశారు.

రంగాపూర్ వద్ద కృష్ణానదిపై వంతెన నిర్మాణం 1962 జూన్‌నాటికి జాతీయ రహదారితో గద్వాల్, రంగాపూర్‌లను కలిపే రోడ్డు ఈ సంవత్సరాంతానికి పూర్తికాగలదని వివరించారు

వంతెనల పరమ్మతులు

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ సత్యనారాయణరాజు కిందినలసగడ్డలో 1958 లో వంతెన స్తంభం కూలి రాకపోకలకు అటంకం ఏర్పడగా ఆ మార్గాన్ని మరోవైపుకు మళ్ళించే పథకానికి గతసంవత్సరం సెప్టెంబరు నాటికి 23,246 రూపాయలు ఖర్చయ్యాయని అన్నారు అంచనా వేసిన ఖర్చు 2,69,500 రూపాయలని చెప్పారు.

ఈ సంవత్సరం కురిసిన విపరీత వర్షాల వలితంగా గూడూరు-మద్దూరుల మధ్య కూలిపోయిన వంతెన పునర్నిర్మాణానికి 50 వేలు ఖర్చు కాగలవని, పని శీఘ్రగతి కొనసాగుతున్నదని శ్రీ అల్లూరి వెల్లడించారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ప్రశ్నకు సమాధానమిస్తూ పానింగ్ మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి గుంటూరు జిల్లాలో భూముల స్వాధీనీకరణ కార్యక్రమం ఇంకా పూర్తి కాలేదని, అందువల్ల అక్కడ భూమిని పంచే సమయం అవసరంకాలేదని తెలియజేశారు.

అయనే మరొక సభ్యుని ప్రశ్నకు సమాధానమిస్తూ రోడ్డు నిర్మాణానికి వెనుకటి కృష్ణాజిల్లా బోర్డు సేకరించిన స్థలాలకు నష్టపరిహారాన్ని కోరుతూ పెట్టుకున్న 16 దరఖాస్తులు పరిష్కారంకాకుండా ఉన్నాయి. డిస్ట్రిక్టుబోర్డు జమాఖర్చులు పంచాయతీ సమితికి అప్పగించటం దృష్ట్యా తగిన సమయంలో ఈ నష్ట పరిహారాలు చర్చించబడతాయని చెప్పారు.

భూముల సర్వే

ఉపముఖ్యమంత్రి కె వి రంగారెడ్డి బి దర్శ భిక్షం ప్రశ్నకు జవాబుగా తెలంగాణా ప్రాంతంలో ఇంతవరకు 2,70,86,720 ఎకరాలు సర్వేచేయబడిందని చెప్పారు.

పంచాంగం
11 మార్చి, 1961
శనివారం

శ్రీ శార్వరి సంవత్సర ఫాల్గుణ బహుళ నవమి సాయంత్రం 5.31 వరకు. మూల పగలు 2.5 వరకు వర్జ్యం పగలు 12.34 మొదలు 2.5 వరకు పునః వర్జ్యం రాత్రి 11.1 మొదలు 12 30 వరకు.

వ్యాపారస్తులకు :- వెండిబంగారాలు మంది. ప్రత్తి నూలు మంది నూనెదినుసులు మంది. చింతపండు బెల్లం, పసుపు మిర్చి వగైరా నిలకడ, ఆహారపదార్థాలు స్వల్పతేజి.

రైతులకు :- ఈదినం ఏవ్యవసాయపు పనులకు మంచిదికాదు సాయంత్రం పశువులు కోనుటకు, ధాన్యాలు నిలువలకూ మంచిది.

మంచిచెడ్డలు :- ప్రయాణాలకు ఆర్థిక లావాదేవీలకు, స్థిరాస్తి వరిష్కారాలకు, విద్యావ్యాసంగాలకు, దస్తావేజులు వ్రాయుట మంచిది కాదు. స్నేక్యులేషన్‌వల్ల వస్తం రావచ్చు. గాయాలు తగులకుండా జాగ్రత్తపడవలెను.

అదృష్ట సంఖ్యలు :- 2 - 9 - 3

ఆంధ్రభూమి

శనివారం 11 మార్చి 1961

విద్యా బోధనాభాష

విశ్వ విద్యాలయాల్లో విద్యా బోధనను మాతృభాషలో జరిపించడం ప్రస్తుతం వాంఛనీయం కాదని ఆంధ్ర ప్రదేశ్ విద్యామంత్రి వెల్లడించిన అభిప్రాయంతో ఏకీభవించటం కష్టం కాదు. పరిపాలనను రాష్ట్రీయ భాషలలో పూర్తిగా కొనసాగించడమే ఇంతవరకు సాధ్యం కాలేదు. ఆంగ్ల భాషస్థానే హిందీని ప్రభుత్వ భాషగా ప్రవేశ పెట్టడం కూడా వీలు కాలేదు. కొంత కాలం ఆంగ్ల భాషతోపాటు [illegible] గూడా పరిపా[illegible] రిగబెంచి, [illegible] గా పరిపా[illegible] తీర్చగల [illegible] కూడా సులభంగ [illegible] ఇప్పటికైనా రాష్ట్ర [illegible] ప్రభుత్వం కళాశాలల్లో బోధనా భాషను నిర్ణయించే సందర్భంలో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు, విద్యావేత్తలు ఈ మాత్రముగానైనా ఆలోచన చేయలేదు.

మాతృభాషలో విద్యా బోధన జరగడం అవసరం. వాంఛనీయం. అయితే రెండు శతాబ్దాలకు పైగా ఒక పరభాషలో విద్యా బోధన జరిగినందువల్ల, ఈ కాలంలో దేశ భాషలకు తగిన ప్రాధాన్యం విద్యా విధానంలో లేనందువల్ల బోధనాభాష మార్పును ఎంతో నేర్పుగా, ఓర్పుతో చేయవలసి వుంటుంది. విషయాలను బోధించే అధ్యాపకుల సమస్యలు ఎట్లా వున్నా, విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు అనేకములు ; క్లిష్టమైనవి కూడా. ఇప్పటికి దాదాపు అన్ని ప్రాంతాల్లో సూ ఉన్నత పాఠశాల విద్య వరకూ విద్యాబోధనమాతృ, ప్రాంతీయ భాషల్లోనే జరుగుతూ వుంది. కొన్ని ప్రాంతాల్లో కళాశాల విద్యకూడా ప్రాంతీయ భాషల్లో జరుగుతుంది. విశ్వకళా పరిషత్తుల్లో విద్యా బోధన దేశం అంతటా ఒకే విధంగా వుండవలసిన అవసరాన్ని విశ్వకళా పరిషత్తులు, విద్యావేత్తలు, ప్రభుత్వాలు గుర్తించక పోవడం శోచనీయం. ఇటీవలనే విశ్వకళా పరిషత్తుల విరాళాల సంఘం బోధనా భాషా సమస్యను పరిశీలించి, సమస్య సరిష్కార బాధ్యతను కళాశాలలకు వదలివేయడం జరిగింది. దేశంలోని అన్ని విశ్వకళా పరిషత్తులలో అన్ని శాఖల లోనూ, అన్ని శాస్త్రాల్లోనూ బోధనకు అవకాశాలు వుండటంలేదు. కొన్ని విశ్వకళాపరిషత్తులు కొన్ని శాస్త్ర విషయాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ఉన్నత విద్యా బోధనకు, పరిశోధనకు అవకాశాలు కల్పించినవి. సుమారుఒకదశాబ్దంక్రిందటి వరకూ కూడా ఆధునిక శాస్త్రవిషయాల్లో విద్యాబోధనకు దాక్షిణాత్యులుకలకత్తా, కాశీ విశ్వకళా పరిషత్తులకు వెళ్ళవలసి వస్తూవుండేది.

ప్రతి విశ్వకళా పరిషత్తు అన్ని విషయాల్లోనూ బోధన ఏర్పాట్లు చేయకలిగే వరకూ బోధనా భాషను ఏ కళాశాలకు ఆ కళాశాల, ఏ విశ్వకళా పరిషత్తుకు ఆ విశ్వకళా పరిషత్తు బోధనా భాషను నిర్ణయించడం వల్ల ఉన్నత విద్యాబ్యాసానికి సౌకర్యాలు పరిమితమై పోగలవు. అయితే ఉన్నత పాఠశాల వరకూ విద్యా బోధనను మాతృభాషలో, ప్రాంతీయ భాషలో జరుపుతూ కళాశాలల్లో విద్యను మరొక భాషలో బోధించడం వల్ల విద్యా ప్రమాణాలు పూర్తిగా క్షీణిస్తున్నవి. కనుక దశలవారీగా విద్యా బోధనా భాషను మార్చడంలో కొన్ని ప్రత్యేకసమస్యలు ఉత్పన్నమౌతున్నవి. ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి ఈ సమస్యలను పరిష్కరించడంపట్ల శ్రద్ధ వహించవలసి వుంటుంది. విద్యా బోధనా భాషను మార్చడం దశలవారీగాకాక, విషయాల [illegible] జరిగివుంటే బోధించే [illegible] కూడా సులభంగ [illegible] ఇప్పటికైనా రాష్ట్ర [illegible] ప్రభుత్వం కళాశాలల్లో బోధనా భాషను ఒక్కసారిగా మార్చక, క్రమంగా విషయాలవారీగా మార్చడానికి ప్రయత్నించితే విద్యా బోధనను పూర్తిగా మాతృభాషలో జరిపించడం అంత కష్టం కాదు. ఈ మార్పుకు ఎక్కువ కాలం పట్టదుకూడా. ఈ మార్పు సాంకేతిక కళాశాలల్లోనూ ప్రవేశపెట్టవలసి వుంటుంది. విద్యా విధానాన్ని సమగ్రంగా పరిశీలించలేకపోతే ఈ మార్పులు విద్యాబ్యాసాన్ని సులభం చేయడానికి బదులు కష్టతరం చేస్తున్నవి.

లోకసభకు ప్రధాని సందేశం

న్యూఢిల్లీ, మార్చి 8

"ఏ ప్రమాదం సంభవమని మనం భయపడుతూ వచ్చామో ఆ ప్రమాదం సంభవించింది. పంజీకోలుకొనగలరన్న చివరి ఆశ కిరణం కూడా లుప్తమై పోయినది. మనలను ఏకాకులుగా వదలి ఆయన అస్తమించారు. ఆయన మన ప్రియ మిత్రుడు, అనుంగుసహచరుడు. స్వాతంత్ర్య పోరాట కాలంలో ఆయన సమర్థతతో ప్రజలకు నాయకత్వం వహించారు. ఆ తరువాత కూడా ఆయన పలహాలలో బుద్ధి శీకత, లౌకిక పరిజ్ఞానం ఉట్టిపడేవి. అచంచలమైన లక్ష్యతత్వరత, ద్వేషరాహిత్యం ఆయన సొత్తు మహోన్నత హిమాలయ పర్వత సానువులలో పుట్టిన ఆ మహానాయకుడు, ఆ పర్వత రాజాలలోని గంభీరత్వాన్ని, ప్రశాంతతను, దృఢత్వాన్ని కొంతవరకు అలవరచుకున్నారు. నుస్థిరత్వానికి ఆయన పెట్టని కోట. ప్రజలకు, వారి యోచనారీతులకు ఆయన దారి చూపే జ్యోతి" అని శ్రీ పంత్‌మరణాన్ని పురస్కరించుకొని లోకసభకు పంపిన ఒక సందేశంలో ప్రధాని నెహ్రూ పేర్కొన్నారు. ఈ సందేశాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ సత్యనారాయణ సభలో చదివి వినిపించారు.

పాలకపక్షంలో ఆశ్రితపక్షపాతం

శాసనమండలి చర్చలో ప్రతిపక్షసభ్యుల నిశిత విమర్శలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 9

అధికారపక్షానికి చెందిన సభ్యులే శాసనసభలో మంత్రివర్గంపై అనేక ఆరోపణలు చేసినదృష్ట్యా రాష్ట్రం ఆర్థిక వ్యవహారాలు ఈ మంత్రివర్గం చేతిలో భద్రంగా ఉండగలవన్న విశ్వాసం ప్రజలకు పోయినదని స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ ఎమ్ వి శాస్త్రి నేడు శాసనమండలిలో విమర్శించారు. మంత్రివర్గం తక్షణమే రాజీనామా చెయ్యాలనికూడా ఆయన కోరారు. 1961-62 బడ్జెట్‌పై శాసనమండలి చర్చలో ప్రసంగిస్తూ శ్రీ శాస్త్రి పైవిధంగా అన్నారు.

నిజాయితీతోకూడిన పోటీలో సంపదను సేకరించడంపట్ల తమవంటి కొందరికి విశ్వాసంఉన్నదనీ పాలకపక్షం వారికిమాత్రం ఆశ్రిత పక్షపాతంద్వారా సంపదను సాధించడంలో విశ్వాసంఉన్నట్టు కన్పిస్తున్నదనీ ఆయన విమర్శించారు. ప్రజాస్వామ్యం పేరుతో ఒకమూరా పదవులకు అంటిపెట్టుకొని పన్నులను చెల్లించే సామాన్యప్రజను పీడిస్తున్నదని ఆయన విమర్శించారు.

ఉన్నతపదవులలో ఉన్నవారికి చట్టాలపట్ల అచంచలమైన గౌరవం ఉండటం, లంచగొండితనంలేకుండా అధికారంలో ఉన్నవారి ప్రాబల్యానికి లోబడకుండా ఉండే పాలనాయంత్రాంగం ప్రజాస్వామ్యానికి ముఖ్య లక్షణమనీ, కాని ఈ రెండు లక్షణాలు క్రమ క్రమంగా లోపించిపోతున్నాయనీ ఆయన విమర్శించారు.

"అధికార పక్షానికి చెందినవారే ప్రస్తుత పాలక వర్గంపై తీవ్రమైన ఆరోపణలు చేశారు. పంట చేలకు నీళ్ళు పంపిణీ, బస్సు రూట్ల కేటాయింపులు, ప్రభుత్వం కోటాపై మోటారు కార్ల అమ్మకం వంటి అనేక వ్యవహారాలకు సంబంధించి ఈ ఆరోపణలు ఉన్నాయి ఈ ఆరోపణలపై తగు విచారణ జరిపి దోషులను శిక్షించే వరకు ప్రజాధనాన్ని తాను భద్రంగా పరిరక్షిస్తున్నానని చెప్పు[illegible] తమ[illegible] అభిప్రాయం. ప్రజా స్వామ్యం పట్ల పాలక వర్గానికి లేశమాత్రమైనా అభిమానం ఉంటే వెంటనే గద్దెదిగి, ప్రజల తీర్పును కోరడం మంచిది" అని ఆయన అన్నారు.

శాసన సభ్యులకు శిక్షణ కళాశాల

శాసన సభ్యులు' మంత్రులు తమ విధి, బాధ్యతలను చక్కగా అవగాహన చేసుకొనడానికి అవసరమైన శిక్షణ ఇవ్వడానికి గాను సిబ్బంది శిక్షణ కళాశాల ఏర్పాటులో మరో శిక్షణాసంస్థను ఏర్పాటు చెయ్యాలని శ్రీ పాపిరెడ్డి సూచించారు. శాసన సభ్యులలో అవినీతికి సంబంధించిన పరిశీలనలు జరపడానికి ప్రత్యేక బ్యూరోను స్థాపించాలని కూడా ఆయన సూచించారు.

నెల్లూరు మురుగు నీటి పథకం

నెల్లూరు పట్టణానికి మురుగు నీటి పథకాన్ని మంజూరుచేసి అది నిర్మాణంలో ఉండగా నిలిపి వేసినందుకు ఆయన విమర్శించి, ఈ చర్య వల్ల 6 లక్షల రూపాయల ప్రజాధనం దుర్వినియోగ మైనదని ఆయన పేర్కొన్నారు.

వేతనసంఘం స్కేళ్ళను అమలు చెయ్యడంలో తలఎత్తుతున్నచిక్కుల పరిష్కారానికిగాను ఉపాధ్యాయులలోనూ, ఇతర విద్యా వేత్తలలోనూ ఒక సమావేశాన్ని ఏర్పాటు చెయ్యాలనీ, ప్రభుత్వ విద్యా పథకాన్ని అమలు చెయ్యడంలో వస్తున్న చిక్కులను గురించి చర్చలు జరపడానికి సమావేశాలను ఏర్పాటు చెయ్యాలనీ శ్రీ యస్. రామకృష్ణయ్య నూచించారు.

విద్యా వ్యవహారాలకు సంబంధించిన పథకాలపై మద్దాను ప్రభుత్వం చేసినట్టు ఒక శ్వేత పత్రాన్ని ప్రకటించి, ఆ పత్రంలోని పథకాన్ని అమలు చెయ్యడానికి ఒక కమిటీని ఏర్పాటు చెయ్యాలని కూడా ఆయన అన్నారు. ఉపాధ్యాయుల హక్కులు బాధ్యతలను వివరించే పత్రాన్ని ప్రభుత్వంప్రకటిస్తే విద్యారంగంలో సక్రమమైన ప్రమాణాలు నెలకొనగలవని కూడా ఆయన సూచించారు.

విశ్వవిద్యాలయాల గ్రాంట్ల సంఘం చేసిన సిఫార్సులను ఈ ఆర్థిక సంవత్సరంలోనే అమలు చెయ్యాలని డాక్టర్ ఎ. యల్. నారాయణ కోరారు. వృద్ధులకు పెన్షన్ల పథకాన్ని అమలుచేసినందుకు ఆయన ప్రభుత్వాన్ని అభినందించారు.

పేదల స్థితిగతులను మెరుగు పరచడానికి, ప్రజాధనం వృధాకాకుండా ఉండడానికి ప్రభుత్వం తగు చర్యలు తీసుకొనాలని శ్రీ కె. వి. నారాయణ రెడ్డి అభ్యర్థించారు.

తూర్పు గోదావరిజిల్లాలో లాంచీ సౌకర్యాలను అభివృద్ధి చెయ్యాలనీ, వ్యవసాయ కూలీల స్థితిగతులను మెరుగుపరచాలనీ శ్రీ రామలింగరాజు అభ్యర్థించారు.

వేతనసంఘం స్కేళ్ళలోని అసమానతలను తొలగించాలని శ్రీ గురువారెడ్డి కోరారు. ఈ కొత్త స్కేళ్ళు తెలంగాణాలోని 25 వేలమంది ఉపాధ్యాయులకు నిరుత్సాహాన్ని కల్గించాయనికూడా ఆయన అన్నారు

సంస్కృత భాషాభివృద్ధికి ప్రత్యేకాధికారిని నియమించినందుకు శ్రీ జి. వి. శేషాశాస్త్రి ప్రభుత్వాన్ని అభినందించి ఉపాధ్యాయుల స్థితిగతులను మెరుగుపరచడానికి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

వృద్ధులకు పెన్షన్ల సౌకర్యాన్ని కల్గించినందుకు శ్రీ అలీఖాన్ ప్రభుత్వాన్ని అభినందించి, పోచంపాడు ప్రాజెక్టును తక్షణం ప్రారంభించాలనీ, స్వర్ణ, సత్పులప్రాజెక్టుల నిర్మాణానికికూడా పూనుకొనాలనీ అన్నారు కొత్తగా ఏర్పాటైన వక్ఫ్ బోర్డు సభ్యులకు ముస్లిం న్యాయశాస్త్రం సరిగా తెలియదనీ, తెలంగాణా వారికి ఈ బోర్డులో ప్రాతినిధ్యం లేదనీ ఆయన అన్నారు శ్రీయుతులు సి. హెచ్. సుబ్బారావు, బి. గంగారాం, శ్రీమతి కె. రామసుబ్బమ్మగార్లుకూడా చర్చలో పాల్గొన్నారు.

గుంటూరు జిల్లాలో జనసంఘం ఎన్నికల సన్నాహం

తెనాలి, మార్చి 9

స్థానిక ముఖర్జీహాలులో గుంటూరు జిల్లాలోని అన్ని మండల జనసంఘ కార్యదర్శులు యీ నెల 5న సమావేశమై రాబోవు ఎన్నికలకు కార్యక్రమాన్ని చర్చించారు.

నాటి సాయంత్రం స్థానిక జన[illegible] సాత్తు కుదుర్చుకోకూడదని యీ సమావేశంలో నిర్ణయించారు.

గుంటూరుజిల్లాలో 10 ఎసెంబ్లీ స్థానాలకు, ఒక పార్లమెంటుస్థానానికి పోటీచేయటానికి నిశ్చయించారు.

గుంటూరుజిల్లా రజకమహాసభ

నిడుబ్రోలు, మార్చి 9

గుంటూరుజిల్లా రజకజన సేవా సంఘ సాధారణ సభ్యుల సమావేశం ఈనెల 5న సాయంత్రం ఇక్కడ శ్రీ సుబ్బారాయుడు నేతృత్వంలో సంఘాధ్యక్షులు శ్రీ నైనారపు రామయ్య అధ్యక్షతన జరిగింది. జిల్లాలో పలు ప్రాంతాలనుంచి సంఘసభ్యులు, కార్యకర్తలు విరిగిగా వచ్చారు. కార్యదర్శి శ్రీ బాపట్ల వెంకయ్య సభను ప్రారంభిస్తూ, సంఘం లోగడ తీసుకున్న కార్యక్రమాన్ని వివరించి, భవిష్యత్కార్యక్రమాన్ని రూపొందించవలసిందిగా సభ్యులను కోరారు. వివిధ సమస్యలపైన శ్రీయుతులు నిడుబ్రోలు అయ్యవార్లు, నల్లపాటి రాఘవులు మామిళ్ళపల్లి సుబ్బారావు నాగూరు పాపయ్యగార్లు ప్రసంగించారు. శ్రీ దేవరపల్లి కుస్తాన్‌రావు తీర్మానాలను ప్రతిపాదిస్తూ సాధారణ యెన్నికలకు ముందు సంఘం చాలా మెలకువగా, ఐకమత్యతో వ్యవహరించి తన ఆశయాలను, ఆదర్శాలను జన సామాన్యంలో ప్రచారం చేసుకోవాలని, అందుకు వెంటనే జిల్లా మహాసభను జరిపించాలని అన్నారు.

తరువాత, వచ్చే జూన్ మాసంలో జిల్లా మహాసభను జరిపించుటకు తీర్మానించి, ఇప్పటి కార్యవర్గాన్నే ఆహ్వానసంఘంగా వ్యవహరించటానికి అధికారమిచ్చారు. ఈ సంఘాన్ని ఆంధ్రప్రదేశ్ రజకజన సేవా సంఘానికి అనుబంధంగా వుంచుటకు, జిల్లా సభ్యత్వ రుసుమును. ఒక మానంలోపల పూర్తిగా వసూలు చేయుటకు ఏకగ్రీవంగా అమోదించారు. (స్వ. వి)

ఎక్సర్ టెక్నీషియన్ల కార్యవర్గ సమావేశం

ఏలూరు, మార్చి 9

ఆంధ్రప్రదేశ్ ఎక్సర్ టెక్నీషియన్ల కార్యనిర్వాహక వర్గ సమావేశం మొన్న 5వ తేదీన శ్రీ మానిచంద్ అధ్యక్షతను ఇక్కడజరిగింది. కార్యదర్శి శ్రీ పాండురంగారావు అర్థసంవత్సర నివేదిక సమర్పించారు. వివిధ జిల్లాలనుంచి అనేకమందిప్రతినిధులు వచ్చి పాల్గొన్నారు. (స్వ. వి.)

విద్యావ్యాప్తికి నిర్విరామ కృషి

శ్రీరామా ఉన్నతపాఠశాల భవనానికి విద్యామంత్రిచే శంకుస్థాపన

(స్వ విలేఖరి)
గుంటూరు, మార్చి 4

"దేశంలో విద్యాధికులు ఎక్కువమంది కావాలి ఈ పని జరగకపోతే స్వాతంత్ర్యం వచ్చి సార్థకంలేదు" అటు ప్రభుత్వం ఇటు వ్యక్తులు ఈ విద్యారంగంలో మహత్తరమైన అభివృద్ధిని తీసుకొని రావాలి రానున్న జులైనుంచి ప్రభుత్వం నిర్బంధ ఉచిత ప్రాథమిక విద్య విధానాన్ని అమలుపరచ నున్నది మాధ్యమిక సెకండరీ విద్యాభివృద్ధి విషయంలో వదాన్యులు శ్రీమంతులు, పెద్దలు ముందుకువచ్చి కృషిచేయాలి. ప్రభుత్వంతోపాటు మీరు ఈ భారాన్ని వహించాలి" అని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ ఎస్ బి పి పట్టాభిరామారావు గుంటూరునకు సమీపంలోగల మోతడక గ్రామంలో శ్రీ రామా హైస్కూలుభవనాలకు శంకుస్థాపన చేస్తూ అన్నారు

జిల్లా పరిషదధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు (ఎం ఎల్ ఎ) సభాధ్యక్షత వహించారు

శ్రీ రామా హైస్కూలు కమిటి అధ్యక్షులు బండ్లమూడి సుబ్బయ్య స్వాగత వచనాలు పలికారు హైస్కూలు పాలకవర్గం వారు, మోతడక మండలి కాంగ్రెసు సంఘంవారు మంత్రిగారికి స్వాగతపత్రాలు సమర్పించారు గుంటూరు మునిసిపాలిటీ మాజీ చెయిర్మెన్ శ్రీ చేళ్ళూరు హనుమయ్యగారు. మాట్లాడుతూ ప్రభుత్వం దగ్గరనుంచిరు 70000 గ్రాంటు తెచ్చి, స్కూలు అభివృద్ధికి నిర్విరామకృషిచేస్తున్న శ్రీ బండ్లమూడి సుబ్బయ్యనభినందించారు

శ్రీ బండ్లమూడి సుబ్బయ్య వందన సమర్పణ చేశారు

శరభయ్య హైస్కూలు పూర్వ విద్యార్థి సంఘం

పంచమ వార్షికోత్సవం

నత్తెనపల్లి, మార్చి 9

వెలుగూరి శరభయ్యగుప్త హైందవోన్నత పాఠశాల పూర్వవిద్యార్థి సంఘ పంచమ వార్షికోత్సవం ఇటీవల జరిగింది

అసిస్టెంటు [illegible] శ్రీ మద్ది ఆదినారాయణ [illegible] సభాధ్యక్షత వహించారు. [illegible] వారి [illegible] విపక్షరణ చేశారు.

నూతన కార్యవర్గానికి శ్రీ మద్ది ఆదినారాయణను అధ్యక్షులుగను, శ్రీ [illegible] గను ఎన్నుకొన్నారు.

ఈ సమావేశానికి శ్రీ వెలుగూరి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.

అటల పోటీలలో గెలిచిన వారికి పాఠశాల పూర్వ విద్యార్థిని శ్రీమతి టి. సుందరీబాయి బహుమతి ప్రదానం చేశారు. శ్రీ పి. యస్. వి. యస్. చలపతిరావు వందన సమర్పణ చేశారు.

ఆ రాత్రి కుమారి బాలవసంత సంగీత కచేరి జరిపారు శ్రీ జొన్నలగడ్డ బజ్‌జాన్ వాద్య సంగీతం జరిపారు.

'ఈ ఇల్లు అమ్మబడును' అనే నాటికను కూడా ప్రదర్శించారు.

ట్రైనింగు కాలేజీ హాస్టల్ వార్షికోత్సవం

రాజమండ్రి మార్చి 9

రాజమండ్రిలోని ప్రభుత్వ ట్రైనింగు కాలేజీ హాస్టలు వార్షికోత్సవము యీ నెల 5వ తేది సాయంత్రం కళాశాల సమావేశమందిరంలో ప్రధానాచార్యులు శ్రీ వి. హబీబుల్లా అధ్యక్షతను జరిగినది. రాజమండ్రి వాణిజ్యమండలి అధ్యక్షులు శ్రీ దేవత రామమోహనరావు ప్రధాన అతిథిగా వున్నారు. డివ్యూటివార్డన్ లిప్టైనెంటు శ్రీ వి. ఎస్. నారాయణ స్వాగతం చెప్పి హాస్టలు వార్షిక నివేదికచదివి సమర్పించారు హాస్టలు యీ వేడు అదంనగా చేయబడిన నదుపాయలను వివరించి, గృహాయజమాని చేత అనదుపాయములు చేయించిన శ్రీ రామమోహనరావుకు కృతజ్ఞత తెలిపారు. హాస్టలు కార్యదర్శి శ్రీ జి. సామ్యూల్ తమ సభ్యుల కార్యకలాపాల నివేదికచదివారు అటల పోటీలలోను విచిత్రవేశాల ధారణలలోను సంగీతంలోను ఉత్తీర్ణులైన వారికి భాషాప్రవీణ శ్రీమతి కోడూరు లీలవతిదేవి బహుమతి ప్రదానంచేశారు

హాస్టలులో ఈ సందర్భములో రాత్రి విందుజరిగినది. విందుఅనంతరము ఆడ్వొకేటు శ్రీ కోడూరి రాజారావు చౌదరి విడ్కోలు పాఠోపదేశంచేశారు.

లిప్టైనెంటు వి ఎస్. నారాయణ వందన సమర్పణచేశారు. (స్వ. వి)

గుంటూరు పురపాలక సంఘం ఎన్నికల వాయిదాపై శాసనమండలిలో ప్రశ్నలు

(ఆంధ్రభూమి విలేకరి)
హైదరాబాద్, మార్చి 9

గుంటూరు పురపాలక సంఘం ఎన్నికల సందర్భంలో నామినేషన్ల స్వీకరణకు ముందుగానే ఎన్నికల వాయిదా ఉత్తరువులు జారీచేయడం జరిగిందని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య శాసనమండలిలో నేడు వెల్లడించారు.

గుంటూరు పురపాలక సంఘం వోటర్ల జాబితాలు తప్పులతడకలుగా ఉన్నాయనీ, అనేక దొంగ పేర్లు నమోదు చెయ్యడ్డాయనీ, ఎన్నికలకు ముందుగానే ఈ లోపాలను సవరించాలనీ ప్రభుత్వానికి అనేక అభ్యర్థనలు చేరాయనీ ఆయన అన్నారు వోటర్ల జాబితాను పరిశీలించిన అనంతరం అందులో అనేక దొంగ పేరు చేర్చబడినట్టు ప్రభుత్వం కూడా గుర్తించినదనీ, ఎన్నికలు జరపడానికి ముందు ఈ లోపాలను తొలగించడం అవసరమని నిర్ణయించిందనీ కూడా ముఖ్యమంత్రి వెల్లడించారు

వోటర్ల జాబితాలను సవరించడం జరిగిన వెంటనే ఎన్నికలు జరుగగలవని ఆయన ప్రకటించారు

కడెం ప్రాజెక్టు

కడెం ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటివరకు 52 078 వేలు ఖర్చయినదనీ, మరో 191 లక్షలు అవసరమనీ పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు శ్రీ బి గంగారాం ప్రశ్నకు జవాబుగా వెల్లడించారు ఈ సంవత్సరాంతంలోగానే ఆ ఆనకట్ట నిర్మాణం పూర్తికాగలదని ఆయన వివరించారు

సోమశిల ప్రాజక్టు

సోమశిల ప్రాజక్టు నిర్మాణ [illegible] వ్యయాన్ని తగ్గించడానికి గాను ఆ ప్రాజెక్టు అంచనాలను కేంద్ర జల విద్యుచ్ఛక్తి సంఘం తనకు తిప్పి పంపినదని శ్రీ సత్యనారాయణరాజు శ్రీ పాపిరెడ్డి ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు ఈ అంచనాలను నీటిపారుదల విభాగం చీఫ్ ఇంజనీరు పునః పరిశీలిస్తున్నారనీ, అది పూర్తికాగానే సవరించబడిన అంచనాలను ఆమోదానికై కేంద్రానికి పంపడం జరుగుతుందనీ ఆయన అన్నారు

కేంద్రజల విద్యుచ్ఛక్తి ఉపశాఖ మంత్రి శ్రీ హాథీ శ్రీశైలం ప్రాజెక్టు స్థలాన్ని యీ మధ్య సందర్శించినప్పుడు యీ ప్రాజెక్టు విషయంలో చర్చలు ఏవీ జరుగలేదని శ్రీ అల్లూరి శ్రీ యస్ వెంకటసుబ్బయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు అయితే ఈ ప్రాజెక్టుకు సంబంధించిన ప్రధాన వివరాలను మాత్రం ఛాపుల సహాయంలో ఆయనకు వివరించడం జరిగిందని శ్రీ అల్లూరి అన్నారు యీ ప్రాజెక్టు పథకానికి కేంద్రజల, విద్యుచ్ఛక్తి సంఘంవారి సాంకేతికామోదం లభించవలసి ఉన్నదనికూడా ఆయన వివరించారు.

ఆంధ్ర. తెలంగాణాలలో ప్రాథమిక పాఠ్యపుణాళికలు

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో ప్రాథమిక పాఠశాలల పాఠ్యక్రమాల ఏకీకృత కార్యక్రమం పూర్తయినదని విద్యామంత్రి శ్రీ పట్టాభిరామారావు శ్రీ పి శ్రీరామమూర్తి ప్రశ్నకు జవాబుగా వెల్లడించారు

ఉన్నత పాఠశాలలు, బహుళార్థ సాధక పాఠశాలలు మొదలైన వాటి విషయంలో కూడా ఉభయ ప్రాంతాలకు సామాన్యంగా ఉండే పాఠ్యపుణాళిక ముసాయిదా తయారయినదనీ, ఈ పాఠ్యపుణాళిక ముసాయిదాల ప్రచురణకు ఏర్పాట్లు జరుగుతున్నాయనీ ఆయన వివరించారు.

కోడూరు సహకారసంఘం ధనం దుర్వినియోగం

కోడూరు సహకారసంఘం మాజీ కార్యదర్శి శ్రీ భూపతి కుటుంబరావు [illegible] తగుచర్యలు తీసుకొనడం జరుగుతున్నదని సహకారశాఖ మంత్రి శ్రీ చంద్రమౌళి. శ్రీ కొల్లా వెంకయ్య ప్రశ్నకు సమాధానంగా వెల్లడించారు. ఈ దుర్వినియోగం జరిగిన ఫలితంగా ఈ సంఘం డైరక్టరు 11మందిలోను ఏడుగురిని తొలగించడం జరిగిందనికూడా ఆయన వెల్లడించారు.

ప్రభుత్వసిబ్బందికి, స్థానికసంస్థల సిబ్బందికి జీతాలస్కేళ్ళను పునర్నిర్ణయించడంవల్ల ప్రభుత్వం భరించవలసివచ్చే సొమ్మును అంచనా వెయ్యడం పూర్తయిన అనంతరం రెండవ వేతనసంఘం సిఫార్సుల పరిశీలన ప్రారంభంకాగలదని ఆర్థికమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ వై. ఈశ్వరరెడ్డి ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

చెర్లరేంజిలో 559 చెట్లను అక్రమంగా కొట్టివేయడం జరిగిననంపుటనను పురస్కరించుకొని ఆ రేంజి అటవీశాఖ గాస్తుపై క్రమశిక్షణ చర్యలను తీసుకొనడం జరుగుతుందనీ, ఇంకా జిల్లా అటవీశాఖాధికారి ఉత్తరువులను జారీచెయ్యడం జరగలేదనీ అటవీశాఖామంత్రి తరపున ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య, శ్రీ ఎ రామారావు ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

మోటూరు హైస్కూలు వార్షికోత్సవము

మచిలీపట్నం, మార్చి 8

మోటూరు జిల్లా పరిషత్తు హైస్కూలు వార్షికోత్సవము ప్రముఖ సాహితీవేత్త శ్రీ కాటూరి వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతను ఇటీవల జరిగింది. ముఖ్య అతిథులను సభికులకు పరిచయం చేశాక స్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ [illegible] సమర్పించారు

తరు అధ్యక్షవన్యాసములో, శ్రీ వెంకటేశ్వరరావుగారు ప్రస్తుతము అమలు జరుగుచున్న అభివృద్ధి కార్యక్రమములలో విపరీతమైన దుబారా ఖర్చు అవుతోందన్నారు శ్రీ యుతులు జి సాంబశివరావు (గుడివాడ అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో అధ్యాపకులు), డి. చింతాలు (బ్లాకు డెవలెప్‌మెంటు అధికారి), యస్. తిరువళ్ళూరుగార్లు కూడా ప్రసంగించారు.

మోటూరు, దొండపాడు గ్రామములచే బహూకరించబడిన వెండి పతకములు, ట్రాఫీలను, శ్రీ జి. సాంబశివరావుగారు, విజేతలకు (అటల పోటీలు వగైరా) పంచిపెటారు. స్కూలు ఉపాధ్యాయుల సంఘ కార్యదర్శి, శ్రీ ఆర్. జనార్దనరావు వందన సమర్పణ చేశారు.

సభా ప్రారంభమునకు ముందు, హైస్కూలు సిబ్బంది వారిచే శ్రీ వెంకటేశ్వరరావు, సాంబశివరావు గార్ల గౌరవార్థము తేనీటి విందు ఏర్పాటు చేయబడింది. వినోద కార్యక్రమములతో సభముగిసింది.

(స్వ. వి.)

గోనెసంచి శవం కేసు

ముద్దాయిలకు శిక్ష

(స్వకీయ విలేకరి)
ఏలూరు, మార్చి 9

బ్రాదరవాడ సీతారామరాజు హత్య కేసు విచారణ జేసి 1 మంతెన పేరంటాలు అనే అచ్చాయమ్మ 2. చేకూరి సూర్యనారాయణరాజు 3 ముదునూరి కుముందం అనే వెంకట్రాజు అను వారలకు యావజ్జీవ కారాగారం, 8 సంవత్సరాల కఠిన జైలు శిక్షలు విధిస్తూ ఏలూరు అదనపు జిల్లా సెషన్స్ జడ్జి శ్రీ యస్ ఎ రహమాన్ తీర్పు చెప్పారు

ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం అపూర్వగా మారిన రుద్రరాజు సుబ్బరాజుతో కల్సి మొత్తం అందరూ అచ్చాయమ్మతో కలిసి వుంటున్న సీతారామరాజు నుఖూని చేశారు.

అచ్చాయమ్మ భీమవరంలోని బొండరాజు అనే ఒక హోటల్ యజమాని భార్య అతనితో సంబంధాలు తెలుసుకుంది రెండవ ముద్దాయి ఈమె సోదరుడు. 3వ ముద్దాయి గరగపర్రు నివాసి హత్య కాబడిన సీతారామరాజు అచ్చాయమ్మను 5, 6 సంవత్సరాల నుంచి తనతో వుంచుకుంటున్నాడు - అచ్చాయమ్మ సోదరుల సహాయంతో దొంగసారా అమ్ముతుండేది మొదటి హతుడు మొదటి ముద్దాయి కలిసి మెలిసి వుండేవారు. అయితే అచ్చాయమ్మ కావు సారాయి వ్యాపారం చేయడం సీతారామరాజు అసహ్యించుకొనే వాడు ఇతను ఆమె సహాయంతో ఒక లారీ కొన్నాడు. కాని తర్వాత ఆమె పేరుతో దీని పర్మిట్ మార్చడం జర్గలేదు. ఈ కలహాలవల ముద్దాయిలు కలిసి సీతారామరాజును తుదముట్టించారు.

మొత్తం 40 మంది సాక్షులు విచారించబడ్డాయి మొదటి ముద్దాయి తరపున శ్రీయుతులు కె జగన్న

త్వరలో కోయిరాలా ప్రభృతుల విడుదల

నేపాల్ ఆర్థికమంత్రి శ్రీ షా వెల్లడి

న్యూఢిల్లీ. మార్చి 10

నేపాల్ మాజీ ప్రధాని శ్రీ బి. పి. కోయిరాలా, ఆయన అనుచరులను త్వరలోనే విడుదల చేయడం సంభవమని నేపాల్ ఆర్థిక మంత్రి ఐక్యరాజ్య సమితి సర్వ ప్రతినిధి సభలో నేపాల్ ప్రతినిధివర్గం నాయకుడు అయిన శ్రీ ఋషీకేష్ షా అన్నారు.

నిన్న ఇక్కడ విలేఖరులతో ఆప్తాగోష్ఠి సమావేశంలో శ్రీ షా పై విధంగా అన్నారు

ఎన్నిరోజులలో విడుదల సంభవమో చెప్పవలసి నదని కోరగా శ్రీ షా "సాధ్యమైనంత త్వరలో" అని అన్నారు.

త్వరలోనే నేపాల్ రాజు మహేంద్ర ఒక ముఖ్యమైన ప్రకటన చేయగలరని ఆయన అన్నారు దాని ఫలితంగా నిర్బంధంలో ఉన్న నాయకులు విడుదలవటం, ప్రభుత్వం ఒక కొత్త విధానాన్ని అవలంభించటం జరగవచ్చునని ఆయన అన్నారు.

శ్రీ ఋషీకేష్ షా ఆసియా దూర ప్రాచ్య ఆర్థిక సంస్థ సమావేశంలో పాల్గొనటానికోసం ప్రస్తుతం ఇక్కడ ఉన్నారు ఇక్కడ నుంచి ఆయన న్యూయార్క్ వెడతారు.

రాజ్యాంగాన్ని రద్దుచేయటంలో రాజచర్య సమర్థనీయమేనా అని విలేఖరులు ప్రశ్నించగా రాజ్యాంగాన్ని రద్దుచేయలేదని నిన్న నిబంధనలను తాత్కాలికంగా రద్దుచేయటం మాత్రమేజరిగిందని శ్రీ షా అన్నారు.

నోబెయస్ కార్పస్ నిర్బంధంలో ఉన్నవ్యక్తి తన నిర్బంధం వల్ల మేరదనిన్యాయస్థానంలో సవాలుజేసే హక్కును తమదేశంలో త్వరలోనే ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆయన వెల్లడించారు.

సింహళంలో తమిళ భాషా ఉద్యమం

ఇతర ప్రాంతాలకు వ్యాపించే సూచనలు

[illegible] మార్చి 10

[illegible] నిన్న అధికా[illegible] దుకు నిరసనగా [illegible] తున్న పెద్దరళ్ళ [illegible] సింహళ [illegible]ను మాట్లాడే ప్రాంతాల్లో కూడా ఉద్యమాన్ని ప్రారంభించడానికి సాయత్త మౌతున్నది.

"సిలన్ అబ్జర్వర్" పత్రికా కథనం ప్రకారం "జాతక విముక్తి పెరమున" పార్టీ నాయకుడు శ్రీ రాజారత్నకు ఉద్యమాన్ని కొనసాగించడానికి ఒకస్వచ్ఛంద సేవకులతో దళాన్ని కయారుచేశారు, వీరు సింహళ ప్రాంతాల తమిళుల యాజమాన్యములో ఎన్నడు కానాలను శాంతి యుతంగా బహిష్కరిస్తారట.

ఇది ఇలా వుండగా జాఫ్నాలోని ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు చేసిన "సానుభూతి సూచిక పమ్మె" ఫలితంగా 'రవాణా, ఆరోగ్య తదితర అత్యవసర ప్రభుత్వ శాఖలలో పనిస్తంభించి పోయింది.

శాంతి భద్రతలకు భంగం కలుగకుండా పోలీసు జాగ్రత్త వహించారు. ఏలాంటి దుస్సంఘటనా జరిగినట్టు వార్తలందలేదు.

అదనపు రాబడికి మార్గాలు

రాజ్యసభలో సూచనలు

న్యూఢిల్లీ, మార్చి 10

బడ్జెటుపై రాజ్యసభలో నిన్న, మూడవ రోజు చర్చ సందర్భంలో అనేకమంది సభ్యులు ప్రభుత్వ రాబడికి కొత్తరకం పన్నులు విధించాలని పలు సూచనలు చేశారు.

మద్య నిషేధాన్ని రద్దు చెయ్యాలన్నారు అన్నిరకాల మద్య పానీయాలపైన భారమైన పన్నులు విధించాలని అదనపు లాభాల మీద, విదేశాలపైన, శీతల పానీయాల మీద సుంకాలు విధించాలనేవి సభ్యులు చేసిన ముఖ్య సూచనలు.

ప్రభుత్వ ఖర్చులలో పొదుపు పద్ధతులవలంబించాలని కూడా కొందరుద్ఘాటించారు.

మాజీ కేంద్ర ఆరోగ్య మంత్రికోశ్రీమతి రాజకుమారి అమృతకౌర్ "ఉపబడ్జెట్"ను సమర్థించారు మరొక వెదుగురు కూడా బడ్జెటును పూర్తిగా సమర్థించారు.

నిన్న మాట్లాడిన మిగతా 14 మంది సభ్యులు బడ్జెటును ఏదో ఒక విధంగా విమర్శించినవారే, ఎక్కువ మంది అగ్గిపుల్లలలు, కిరసనాయిలు, న్యూస్ ప్రింట్. కాఫీ, పక్కలు, తేయాకులపై విధించదలచిన అదనపు సుంకాలను పూర్తిగా వ్యతిరేకించారు.

ఇందూలాల్ యాజ్ఞిక్ నిరసన దీక్షా సంకల్పం

దూరశ్రవణ యంత్రాల నిషేధానికి నిరసన

అహ్మదాబాద్, మార్చి 10

అహ్మదాబాద్ నగరంలో కొన్ని ప్రాంతాలలో దూర శ్రవణ యంత్రాల వాడకాన్ని నిషేధిస్తూ పోలీసు అధికారుల ఉత్తర్వుల్ల నిరసనగా నూతన మహాగుజరాత్ జనతాపరిషత్తు నాయకులు, లోక్‌సభ సభ్యులు శ్రీ ఇందూలాల్ యాజ్ఞిక్ నిరసన దీక్షను ప్రారంభించాలని సంకల్పించారు. శ్రీ యాజ్ఞిక్ మొన్న ఒక సభలో ప్రసంగిస్తూండగా పోలీసులు అది నిషేధ ప్రాంతమని చెప్పి దూరశ్రవణ యంత్రాన్ని లాక్కుపోయారు.

ఈ చర్యకు నిరసనగా తాము నిరవధిక దీక్షనూనగలమని, పోలీసులు ఈ నిషేధాజ్ఞను ఉపసంహరించుకుని తమ సభనుంచి లాక్కుపోయిన దూర శ్రవణ యంత్రాన్ని తిరిగి యిస్తేగాని తమ దీక్ష యోచనను విరమించబోమని శ్రీ యాజ్ఞిక్ నిన్న వివరించారు.

తాడేపల్లిగూడెంలో స్వతంత్ర పార్టీ

తాడేపల్లిగూడెం, మార్చి 10

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం తాలూకాలో నెలరోజులపాటు జరిగే స్వతంత్ర పార్టీ ప్రచార యాత్ర ప్రథమ బహిరంగ సభ మాధవరం గ్రామంలో జిల్లా స్వతంత్ర పార్టీ నాయకులు శ్రీ పత్తి శేషయ్య అధ్యక్షతన మార్చి ఒకటవ తేదీన జరిగింది ఆ సభలో జిల్లా స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ కొమ్మారెడ్డి బాపయ్య, కార్యవర్గ సభ్యులు శ్రీ జి. అచ్యుతరాజు శ్రీ పత్సల మల్లిఖార్జునరావు స్వతంత్ర పార్టీ ముఖ్య ఆశయాలను గురించి ఉపన్యసించారు. 2, 3, 4 తేదీలలో వరుసగా అరుగొలనులో శ్రీ ఆడపా కొండయ్య అధ్యక్షతను అలంపురంలో శ్రీ పి. మల్లిఖార్జునరావు అధ్యక్షతను రాచర్లలో శ్రీ మద్దుకూరి కలికిమూర్తి అధ్యక్షతను జరిగిన బహిరంగ సభలలో సహకార సేద్యాన్ని ప్రభుత్వ వ్యాపారాన్ని వ్యతిరేకిస్తూ స్వతంత్ర పార్టీని బలపరచవలసిన అవసరాన్ని గురించి శ్రీ పత్తి శేషయ, శ్రీ పి. మల్లిఖార్జునరావు ప్రభృతులు ఉపన్యసించారు. సభల అనంతరం శ్రీ రామాడక్కి దళం వారు బుర్రకథ చెప్పారు.

సరస్వతీ సామ్రాజ్య మహోత్సవము

శ్రీ అయ్యంకి వెంకట రమణయ్యగారికి సన్మానము

గుడివాడ, మార్చి 10

గ్రంథాలయ శాస్త్రవిశారద, గ్రంథాలయోద్యమ పితామహ, శ్రీ అయ్యంకి వెంకట రమణయ్యగారు ప్రజాహితకార్యాచరణమునకు కడంగినదాది ఏబది సంవత్సరములు పూర్తియైన సందర్భమును వారికి డెబ్బది సంవత్సరముల వయస్సు అయిన సంగతిని పురస్కరించుకొని గుడివాడ పట్టణమున ఈ నెల 17వ తేదీన ఈ ఉత్సవము జరుపుటకు నిశ్చయించినాము.

"ఆంధ్ర పితామహ" మాన్యశ్రీ మాడపాటి హనుమంతరావుగారు అధ్యక్షత వహించుటకును, దేవాదాయ ధర్మాదాయ శాఖామాత్యులు శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు ఉత్సవములను ప్రారంభించుటకును అంగీకరించిరి.

శ్రీ చెరుకువాడ వెంకటనరసింహం శ్రీ జమ్మల మడక మాధవరామశర్మ శ్రీ కాటూరు వెంకటేశ్వరరావు మున్నగువారు ఉపన్యాసముల నిచ్చుటకు అంగీకరించిరి.

పంత్ మరణంపై వార్తా చిత్రం

బొంబాయి, మార్చి 9

ఈ వారాంతంలో ఏర్పాటు చేయబడుతూ విడుదల చేస్తున్న వార్తా చిత్రంలో కీ॥శే॥ శ్రీ పంత్ అంత్యక్రియలు, మహానుభావుడైన శ్రీ పంత్ స్వర్గస్తుడైనప్పుడు అశేష ప్రజానీకం పడిన హృదయ సంక్షోభం, తాము గాఢంగా ప్రేమించిన వ్యక్తికి మౌనంగా అంతిమ వీడ్కోలు చెప్పడం మొదలైన హృదయాన్ని కదిలించే దృశ్యాలన్నీ చిత్రీకరించబడినాయి.

ఏలిజబెత్ మహారాణికి అమెరికా దేశ పర్యటన పూర్తి అయిన సమయంలో ఇచ్చిన వీడ్కోలు, కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ పార్లమెంటులో బడ్జెటును ప్రవేశపెట్టడం, అఖిల భారత వార్తా పత్రికా సంపాదకుల సమావేశాన్ని ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభించడం అస్సాంలో నూతనంగా గౌహాతి నూనె శుద్ధి కర్మాగార స్థాపన మొదలైన దృశ్యాలు కూడా యీ వార్తా చిత్రంలో చూడవచ్చును.

భారత రాజధానిలో జరిగిన సైనిక శాఖ అశ్వప్రదర్శన దృశ్యాలు కూడా ఇందులో చిత్రీకరించారు

పండిత్ పంత్‌కు జోహార్లు

వివిధ గ్రామాలలో సభలు

సికిందరాబాదు, మార్చి 10

నిన్న శ్రీ అన్నం విశ్వనాథరావు అధ్యక్షతన సమావేశమైన సికిందరాబాదు జిల్లా కాంగ్రెసు కార్యవర్గం పండిత గోవింద వల్లభ పంత్ అస్తమయానికి సంతాపం ప్రకటించారు

శ్రీయుతులు వేద ప్రకాశ్ దుసాజ్ (మేయర్) శర్మం సత్యనారాయణ కె. ఎస్. నారాయణ. జి. బి. ముత్యాలరావు శ్రీమతి సుశీలాదేవి విద్యాలంకృత ప్రభృతులు ప్రసంగించారు.

రోడ్డు రవాణా కార్మిక సంఘం

రోడ్డు రవాణా కార్మిక సంఘం వారు శ్రీ మక్దూం మొహియుద్దీన్ అధ్యక్షతన సమావేశమై పండిత్ గోవిందవల్లభ పంత్ అస్తమయానికి తమ తీవ్ర సంతాపాన్ని ప్రకటించారు.

ఆక్రాయి ఉపసంఘం

నిన్న సమావేశమైన నగర పాలక సంఘం అక్రాయి ఉప సంఘం వ్యవహారాలనేవీ ముట్టుకోకుండా [illegible] కంగా సమావేశాన్ని వాయిదావేశారు.

పెదకళ్లేపల్లి

పెదకళ్లేపల్లి, మార్చి 10

కృష్ణాజిల్లా పెదకళ్లేపల్లి గ్రామస్థులు ఈ నెల 7న సభ జరిపి పండిత గోవింద వల్లభ పంత్ అస్తమయానికి సంతాపం ప్రకటించారు.

శ్రీయుతులు అరజా పానకాలు, పశేశ్వరరావు శర్మారావు, గోళ్ల గోపాలరావు ప్రభృతులు పంత్ జీవిత విశేషాలను గూర్చి ప్రసంగించారు.

శంషాబాదు

శంషాబాదు, మార్చి 10

శంషాబాదు కాంగ్రెసు సమితి కార్యాలయంలో ఈ నెల 7న సభ జరిపి శ్రీ పంత్ అస్తమయానికి సంతాపం ప్రకటించారు.

విజయవాడ

విజయవాడ సామారంగంచౌకులో సంతాపసభ జరిగింది. సభకు శ్రీ దిట్టకవి వీరరాఘవయ్య అధ్యక్షత వహించారు. శ్రీయుతులు శిరివురపు కోటీశ్వరరావు, డాక్టరు మల్లెల శోభనాచలపతి చక్రవర్తి, రాయని రాములు, ముమ్మనేని వెంకట రామయ్య ప్రభృతులు ప్రసంగించిం తర్వాత శ్రీ పంత్ ఆత్మశాంతిని కోరుతూ సంతాప తీర్మానం చేశారు. తరువాత కాంగ్రెసు కార్యకర్తలందరూ సామూహికంగా 'రాంధున్' ప్రార్థనలు చేశారు.

పొన్నూరు

పొన్నూరు సంస్కృత కళాశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు శ్రీ పంత్ అస్తమయం పట్ల తమ విచారాన్ని ప్రకటించడానికి సంతాపసభ జరిపారు. శ్రీ వప్పు పేరయ్యశాస్త్రి సభకు అధ్యక్షత వహించారు. తర్వాత ఆయన ఆత్మశాంతికోసం సమూహిక ప్రార్థనలు చేసి సంతాప తీర్మానాన్ని ఆమోదించారు.

జనసంఘ్ అధ్యక్షుని విచార ప్రకటన

రాజమండ్రి, మార్చి 9

భారతీయ జన సంఘ్ అధ్యక్షులు శ్రీ ఎ. ఎస్. రామారావు కీ॥శే॥ పండిత్‌జీ మృతికి సంతాపాన్ని ప్రకటిస్తూ "ఆయన మరణం దేశానికి తీరని లోటన్నారు.

గొప్ప దేశభక్తునిగా, పార్లమెంటు సభ్యునిగా, పరిపాలనా దక్షునిగా శ్రీ పంత్ తన జీవితాన్ని దేశ సేవకే అంకితం జేశారు.

ఈ మహానాయకుని స్మృత్యర్థం రాజమండ్రి పౌరులు హర్తాల్ జరిపారు.

శాసనసభ ప్రశ్నోత్తరాలు

మంత్రుల ప్రయాణ ఖర్చులు, వరంగల్లు అభివృద్ధి, విజయవాడ వ్యాయామకళాశాల

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 10

1960 ఏప్రిల్, మే నెలల్లో మంత్రులు తీసుకున్న ప్రయాణ భత్యాలు, కదువు భత్యాలను గురించి నిన్న విధానసభలో శ్రీ బి. శంకరయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య ఈ క్రింది వివరాలు తెలిపారు

ముఖ్యమంత్రి రు. 2118-20 ఉపముఖ్యమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డి రు 1284270 విద్యా మంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు రు 1396-39 పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు రు. 1709-10, ఆరోగ్య మంత్రి శ్రీ పి. వి. జి. రాజు రు 1580-45 అటవీ ఏళ్ళ సంవర్ధనశాఖ మంత్రి శ్రీ పళ్ళం రాజు రు 480-68, ఆర్థిక మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి రు 1650-85, సహకార దేవాదాయ మంత్రి శ్రీ కె. చంద్రమౌళి రు. 2079-5 హోంమంత్రి శ్రీ మందుముల నరసింహారావు రు 778-6. వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి రు. 1934-76, సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీమతి మానూమాజేరం రు 1079-11, లఘు పరిశ్రమల మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్‌బాపూజీ రు 1900-91 పశుపాలికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి రు 2443-79 మాజీ మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి రు. 2578-20.

శ్రీ పి. రాజగోపాల నాయుడు ప్రశ్నకు సమాధానం చెపుతూ తమ తిరిగి పర్యటనలకుగాను రాష్ట్ర మంత్రులు 1960, జూలై, అక్టోబరు మధ్య కాలంలో తీసుకున్న మొత్తాలు ఈ క్రింది విధంగా ఉన్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

ముఖ్య మంత్రి రు 1885-00. ఉప ముఖ్య మంత్రి రు. 565-00, వ్యవసాయ మంత్రి రు. 930-00 ఆరోగ్య మంత్రి రు. 1156-00, అటవీ శాఖ మంత్రి రు. 405-00, పబ్లిక్ వర్క్సు మంత్రి రు 2427-00, అర్థిక మంత్రి రు. 1295-00 సాంఘిక సంక్షేమ మంత్రి రు. 782 00.

[illegible] శ్రీ కె. సుబ్బారావును [illegible] తిరిగి నియమించ లేదు. ఈ [illegible] తిరిగి తిరిచేందుకు ఉత్తరువులిచ్చే ప్రతిపాదనేది లేదని మంత్రి స్పష్టం చేశారు.

పంచాయతీ హక్కులు

తీర్మానాలను ఆమోదించడం ద్వారా తమ అస్తులను ప్రజలకు ఇచ్చే అధికారం పంచాయితీ సమితులకు లేదని ప్రణాళికా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి శ్రీ కె. వెంకట రెడ్డికి తెలిపారు. నెల్లూరు జిల్లా ఉదయగిరి తాలూకా పంచాయతీ బోర్డు వారు ఆగస్టు 8వ తేదీ తీర్మానం ద్వారా ఆ పంచాయితీ సభ్యులైన శ్రీయుతులు జూపల్లి సర్వయ్య, బిట్టేరి వెంకట సుబ్బయ్యలకు పంచాయితీ అస్తిని ఇచ్చిన విషయం వాస్తవమేనని ఆయన అన్నారు. ఈ విషయంలో ఉన్న నియమాలను విపులీకరిస్తూ ప్రణాళికా మంత్రి పంచాయితీ అస్తుల సేకరణ, బదిలీ నియమావళిలోని 3 (1) నియమాన్ని అనుసరించి పంచాయితీ తన స్థిరాస్తిని, రు. 10 వేలకు మించని అస్తి విషయంలో కలెక్టరు పూర్వామోదంతోనూ, రు 10 వేలకు మించిన అస్తి విషయంలో ప్రభుత్వ పూర్వానుమతితోనూ ఇతరులకు బదిలీ చేయవచ్చు.

జనగామ కాలేజీ డాక్టరు

వరంజలు జిల్లా జనగామలోని సివిలు అనుపత్రిలో లేడీ డాక్టరు లేదనీ, ఆ అనుపత్రికి అనుబంధంగా వైద్యాధికారిణి పదవే లేదని ఆరోగ్య మంత్రి శ్రీ పి.వి.జి. రాజు, శ్రీ జి. రామలింగంకు తెలియజేశారు.

చౌడపల్లె పంచాయతీలో సామూహిక వ్యవసాయం

కొండయ్యగారిపల్లి, మార్చి 10

యువజన సంఘం ఆర్థిక స్థితిని బాగుచేయడానికి, ప్రజలలో సామూహిక కృషి పట్ల అభిరుచిని పెంపొందించడానికి, అభివృద్ధి శిక్షణ గరపడానికి చౌడపల్లె పంచాయతీ సమితిలోని కొండయ్యగారిపల్లె గ్రామ యువకులు సామూహిక వ్యవసాయం చేస్తున్నారు.

జపాను వరిసాగు పద్ధతిలో వీరు ఒక ఎకరం సాగుచేశారు.

ఈ యువజన సంఘాన్ని పాంఘిక విద్యాధికారి శ్రీ జి. రామకృష్ణయ్య, గ్రామ సేవకుడు శ్రీ కె. శ్రీనివాసరావు నిర్వహిస్తున్నారు.

ఇదే విధంగా గడ్డంవారిపల్లి, వీరపల్లి, కొత్తూరు, ఎర్రగంగన్నపల్లి, యువజన సంఘాలవారు కూడా సామూహిక వ్యవసాయం చేస్తున్నారు.

విషాద పరిస్థితులలో శ్రీ కోటంరాజు మృతి

లోకసభలో వాయిదా తీర్మానం: సోమవారంనాడు పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 10

నేషనల్ హెరాల్డ్(లక్నో). నర్చిలైట్ (పాట్నా) దినపత్రికల మాజీ సంపాదకుడు శ్రీ కోటంరాజు రామారావు నడుస్తున్న రైలులోనుంచి పడి మృతినొందిన సంఘటనపై చర్చ జరపాలని కోరుతూ లోకసభలో ప్రతిపాదించబడిన వాయిదా తీర్మానం రైల్వేవారు ఈ సంఘటనకు సంబంధించి సమాచారం సేకరిస్తున్నందున సోమవారం వాటికి వాయిదా వేయబడింది.

"అలారంగొలుసు పనిచేయని రైలులోనుంచి పడి విషాదకరమైన పరిస్థితులలో శ్రీ రామారావు మృతినందిన సంఘటనపై" చర్చ జరపాలని కోరుతున్న ఆ తీర్మానాన్ని పలువురు సభ్యులు కలసి ప్రతిపాదించారు.

ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు సేకరించబడుతున్నాయని, వీలైనంత త్వరలో సమాచారాన్ని సభకు సమర్పించగలనని రైల్వే ఉపమంత్రి అన్నారు.

స్పీకర్ : ఈ వాయిదా తీర్మానాన్ని సోమవారంనాడు నేను సభముందుకు తీసుకువస్తాను.

అంతకుముందు ఒక సభ్యుడు శ్రీ రామారావు ప్రయాణంచేస్తున్న రైలులో అలారంగొలుసు సరిగా పనిచేసి ఏర్పాటు చేయక రైల్వేవారు నేరంగా పరిగణించదగినంత నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని ఆరోపించారు.

రాజ్యసభ సంతాప ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 10

శ్రీ రామారావు మరణానికి సంతాపం ప్రకటిస్తూ నేడు రాజ్యసభ ఒక్క నిముషం మౌనం వహించింది. పాత్రికేయ జీవనాన్ని పోషణం వృత్తిగా గాక, జీవిత పరమావధిగా పరిగణించిన మహనీయుడని సభాపతి శ్రీ రాధాకృష్ణ జోషారు లర్పించారు.

భోజన సంతరం రాజ్యసభలో భూపేశ్ గుప్త మాట్లాడుతూ రైల్వే శాఖ వారి నిర్లక్ష్యమే శ్రీ రామారావు మరణానికి కారణమని ఆపాదించారు

ఖననక్రియలు

శ్రీ రామారావు భౌతిక కాయానివి పాట్నావద్ద గంగా తీరాన అంత్యక్రియలు జరిగాయి. విదేశాంగ మంత్రిత్వ శాఖలో పనిచేస్తున్న వారి పెద్ద కుమారుడు ప్రతాప్ అంత్యక్రియలు జరిపారు. తర్వాత త్రివేణి సంగమంలో అస్థికలు కలుపులకు రైలులో బయలుదేరి వెళ్ళారు.

సెక్రిటరీట్ పత్రికా కార్యాలయం నుంచి "ఉరేగింపుగా శ్రీ రామారావు భౌతికకాయాన్ని గంగా తీరానికి తీసుకవెళ్ళారు. స్థానిక పాత్రికేయ సంస్థల తరఫున శ్రీ రామారావు భౌతిక కాయంపై పుష్పగుచ్ఛాలు ఉంచారు.

ఆదిలాబాదుకు మరో డీలక్స్ బస్సు

హైదరాబాద్, మార్చి 10

హైదరాబాద్‌నుండి ఆదిలాబాదుకు మరో డీలక్స్ ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు మార్చి 12 వ తేదీనుంచి నడుస్తుంది.

ఈ బస్సు రాజీగంజ్, రామాయంపేట, కామారెడ్డి, ఆర్మూరు, దూదిగామ, నిర్మల్, ఇచ్చోడా, గుడి ఉట్నూరులలో మాత్రం ఆగుతుంది. నిర్మల్‌లో అరగంట, కామారెడ్డిలో పావుగంటసేపు ఆగుతుంది.

హైదరాబాద్ నుండి ఈ బస్సు వరలు 12 గంటలకు బయల్దేరి సాయంత్రం 7-45 గంటలకు ఆదిలాబాదు చేరుతుంది. తిరిగి వరలు 2 గంటలకు ఆదిలాబాదు నుండి బయల్దేరి రాత్రి 9-45 గంటలకు హైదరాబాదు చేరుతుంది.

ప్రస్తుతం ఈ దారిలో ఒకే ఒక డీలక్స్ ఎక్స్‌ప్రెస్‌బస్ నడుస్తున్నది.

విధానసభ సంఘాల ఎన్నిక

హైదరాబాద్, మార్చి 10

విధానసభకు చెందిన వివిధ సంఘాలఎన్నికకైనభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు నేడు తేదీలు నిర్ణయించారు.

మార్చి 15 పబ్లిక్ అకౌంట్సు కమిటీ (18 సభ్యుల) ఎన్నిక జరుగుతుంది. ఈ సమితికి శాసనమండలి రిగురిని నియమిస్తుంది.

మార్చి 18 న, 18 సభ్యుల అంచనాల సంఘాన్ని ఎన్నుకుంటారు. దీనికికూడా ఆరుగురినే శాసనమండలి నుండి నియమిస్తారు.

15 సభ్యుల సభాహక్కుల సంఘాన్ని మార్చి 14 న ఎన్నుకుంటారు.

క్రీడాభూమి

ఏలూరు టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలు

ఏలూరు, మార్చి 10

ఏలూరుక్లబ్ ఏర్పాటు చేసిన సంజీవి మెమోరియల్ టెన్నిస్ ఛాంపియన్‌షిప్ పోటీలు యీ నెల 6 వ తేదీన ప్రారంభమయ్యాయి ఇందులో ఆంధ్రప్రదేశ్, మద్రాస్, మైసూరు రాష్ట్రాలకు చెందిన ప్రధాన ఆటగాళ్ళంతా పాల్గొన్నారు.

గత 8వ తేదీవరకు జరిగిన ఆటల ఫలితాలు:

సింగిల్సు

కె. యస్. రామారావు (విజయవాడ) జి. సత్యనారాయణను ఓడించారు (6-1,6-2)

బి. యస్ రాజు (ఏలూరు) గుప్త (ఏలూరు)ను ఓడించారు, 9-7, 6-1.

రమేష్ (ఏలూరు) దాలత్‌రాంను ఓడించారు, 6-1, 6-3.

యస్ యస్ ఆర్ మూర్తి, డి యస్. యస్ మూర్తిని ఓడించారు, 6.0.15 15 7-5.

కె. సత్యనారాయణ, వ్యాస్‌ను ఓడించారు, (6-2,6 2).

ప్రసాదరావు కె. రామమోహనరావును ఓడించారు, (6-0, 7-5)

ఆర్ వి. శ్రీహరిరావు, రంగస్వామిని ఓడించారు (6-1, 6-2).

డబుల్స్

యస్ యస్ ఆర్. మూర్తి, యస్. వి. వ్యాస్‌లు; బి యస్ రాజు, డి యస్. మూర్తిలనుఓడించారు(6-3,4-6,6-4)

ముదుకృష్ణ,అప్పారావులు,జి సత్యనారాయణ, ముక్తేశ్వర్ లను ఓడించారు. 6-3, (6-2)

సల్దానా,శేషగిరిలు,అంజనేయులు, జైనులనుఓడించారు (6-1, 4 6 6-0)

వి. వి. హనుమంతరావు, పి.శ్రీరాములు,ప్రెఫర్,విశ్వేశ్వరరావు, లను ఓడించారు,(6-1,6-2).

జాతీయ హాకీపోటీలు

బెంగాల్‌పై పంజాబ్ విజయం

హైదరాబాదు, మార్చి 10

ఇక్కడ జరుగుతున్న జాతీయ హాకీ పోటీల కడపటి "క్వార్టర్ ఫైనల్స్"లో నేడు పంజాబ్ జట్టు బెంగాల్ జట్టుపై ఒక గోలు చేసి విజయం పొందింది.

అంతర్ రైల్వే క్రికెట్ పోటీలు

"ఉత్తర రైల్వే" జట్టు విజయం

కలకత్తా, మార్చి 10

ఇక్కడ జరిగిన అంతర్ రైల్వే క్రికెట్ పోటీ ఫైనల్స్‌లో "ఉత్తర రైల్వే జట్టును ఓడించింది. విజయం పొందింది.

స్కోరు వివరాలు :-

ఉత్తర రైల్వే జట్టు :-

మొదటి ఇన్నింగ్స్ : 54 పరుగులు

రెండవ ఇన్నింగ్స్ :240 పరుగులు

(7 వికెట్లు నష్టానికి మాత్రమే)

తూర్పు రైల్వే జట్టు:-

మొదటి ఇన్నింగ్స్: 292 పరుగులు

రెండవ ఇన్నింగ్స్: 98 పరుగులు

"రంజీ ట్రోఫీలో"

బొంబాయిజట్టు విజయం

ఉదయపూర్, మార్చి 10

"రంజీట్రోఫీ" క్రికెట్ ఛాంపియన్‌షిప్" పోటీ ఫైనల్స్‌లో బొంబాయిజట్టు ఈవేళ రాజస్థాన్ జట్టును ఓడించి, పతకాన్ని పొందింది.

స్కోరు వివరాలు

బొంబాయిజట్టు

మొదటి ఇన్నింగ్స్-346 పరుగులు

రెండవ ఇన్నింగ్స్-44 పరుగులు

(మూడు వికెట్లకు)

రాజస్థాన్‌జట్టు

మొదటి ఇన్నింగ్స్-140 పరుగులు

రెండవ ఇన్నింగ్స్-249 పరుగులు

బొంబాయిజట్టు ఉమ్రిగర్ నాయకత్వాన "రంజీట్రాఫీ"ని గెలుచుకోవటం వరుసగా ఇది మూడవ పర్యాయం.

1934లో రంజీట్రాఫీని ఏర్పాటు చేసింది మొదలు బొంబాయిజట్టు 12 సార్లు విజయంపొంది ఆ ట్రాఫీ గెలుచుకుంది.

శివకుమార్‌లాల్ ఫుట్‌బాల్ పోటీలు

హైదరాబాదు, మార్చి 10

అఖిల భారత, శివకుమార్‌లాల్ పత్రిక ఫుట్‌బాల్ పోటీలు వచ్చే ఏప్రిల్ నెలలో జరుగుతాయి

ఈ పోటీలలో పాల్గొనే వారు ఏప్రిల్ 12వ తేదీలోగా ప్రవేశ దరఖాస్తును పంపుకోవచ్చు.

హాకీ ఫైనల్సు

ఆకాశవాణి వ్యాఖ్య

హైదరాబాద్, మార్చి 10

ఇక్కడ జరుగుతున్న జాతీయ హాకీ పోటీల సందర్భంలో సెమీఫైనల్స్ పోటీలు జరిగే రోజులలో, హైదరాబాద్ ఆకాశవాణి 'కామెంటరీ' కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తుంది.

దీనిని ఏఏ తేదీలలో ఏర్పాటు చేస్తున్నదీ తరువాత తెలుపుతారు.

ఈ "కామెంటరీని" 405 4మీటర్లపై సాయంత్రం గం॥ 4.55 నుండి గం॥ 6.05 వరకు,మరియుగం॥6-15 నుండి ప్రసారం చేస్తారు.

సహకార శాసనం

[1వ పేజీ తరువాయి]

బ్యాంకుల తాలూకు జమా ఖర్చులు పోలీసు చర్యలనాటి నుంచి కన్పించనందున ఆ జమా ఖర్చులను ఆడిట్ చెయ్యడం వీలు కాలేదని మంత్రి అన్నారు. అంతేగాక తమ శాఖలో ఆడిట్ ఉద్యోగుల కొరత కూడా ఉన్నదనీ అందువల్ల ప్రయివేటు ఆడిటర్లను నియమించు కొనడానికి కొన్ని సంఘాలకు అనుమతి ఇవ్వడం జరిగిందనీ ఆయన అన్నారు.

ఖమ్మం సెంట్రల్ బ్యాంకు వ్యవహారం

ఖమ్మం సెంట్రల్ బ్యాంకు వ్యవహారంలో తుదితీర్పులు జారీచేసే ముందు ప్రతిపక్ష నాయకుని సంప్రదించలేదన్న విమర్శను ప్రస్తావించి అవ్యవహారానికి సంబంధించినప్పుడు మామూలుగా తనవద్దకు అనుసరించినట్టు రానందువల్లనే తాను శ్రీ సుందరయ్యతో సంప్రదించలేక పోయానని శ్రీ చంద్రమౌళి అన్నారు.

భద్రాచలం అర్బన్ బ్యాంకు గడువు ముగిసిన జమాయిలను చెల్లించలేకపోయినందువల్ల మామూలుగా సహకార సంఘాల రిజిస్ట్రారు అ బ్యాంకు పోనీయివ్వడం జరిగిందని ఆయన వివరించారు.

మార్కెటింగ్ సహకార సంఘాలకు, ప్రొసెసింగ్ సంఘాలకు వాటాధనం. [illegible] ప్రభుత్వం [illegible] ఇచ్చినందువల్ల పాత [illegible] డైరెక్టర్లను నామినేట్ చెయ్యడం జరిగిందని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాలు కూడా ఇదే విధానాన్ని అవలంబిస్తున్నాయని ఆయన వివరించారు. పశ్చిమ గోదావరి జిల్లా కేంద్ర సహకార మార్కెటింగ్ సంస్థ వ్యవహారాలలో 'కొన్ని' నిర్లక్ష్యాలు జరిగాయని ప్రభుత్వం సహకార సంఘం రిజిస్ట్రారు [illegible] తప్పు తీర్పు [illegible] ఉటంకించగా [illegible] ప్రశ్నలు వేశారు. [illegible] నను చూస్తే ఆయన [illegible] పైపని చేస్తున్నారని [illegible] భాగం మంత్రి చదువుతున్న [illegible] తీర్పుభాగాలలో లేదా అని శ్రీ సుందరయ్య ప్రశ్నించి, ఆ తీర్పునకక్షిసు సభకు సమర్పించాలని కోరారు. ఈ తీర్పు ప్రతినిధిసభకు సమర్పించడానికి తనకేదీ అభ్యంతరంలేదనీ, అయినా ఈ తీర్పు ప్రశ్నలు ప్రభుత్వానికే ఇంకా లభ్యం కాలేదనీ, ఆయన వివరించారు.

తీర్పును సమగ్రంగా చదవనిదే సభ్యులు తొందరపాటు విమర్శలు చెయ్యరాదని శ్రీ చంద్రమౌళి అనగానే శ్రీ సుందరయ్య లేచి మంత్రి సమాధానం సభ్యులపై ఆరోపణ పూర్వకంగా ఉన్నదనీ, స్పీ

రెండేళ్లలో అన్ని గ్రామాలకు సమాజాభివృద్ధి కేంద్రాలు

:(0):

విధానసభలో ప్రణాళిక మంత్రి శ్రీ పి. రంగారెడ్డి ప్రకటన

("ఆంధ్రభూమి" ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 10

"1963 అక్టోబరు నాటికి ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని గ్రామాలు సమాజాభివృద్ధి కేంద్రాల క్రిందికి రాగల"వని ప్రణాళిక, ప్రచార శాఖల మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి, నేడుతమ శాఖల పద్దులను చర్చకు ప్రతిపాదిస్తూ విధాన సభలో ప్రకటించారు.

సమాజాభివృద్ధి పథకానికి గాను 1961-62 సంవత్సరానికి రు. 5,84,19,800 రూపాయలు మంజూరు చేయవలసిందిగా విధాన సభను కోరుతూ శ్రీ రంగారెడ్డి పై విషయాన్ని వెల్లడించారు.

"ఆంధ్రప్రదేశ్‌లో ఈ పథకాలు ఏవిధంగా అమలు జరుగుతున్నాయో ఏ మేరకు ఫలవంతమయ్యాయో కూలంకషంగా పరిశీలించడానికి ఒక ప్రత్యేక సంఘాన్ని నియమించవలసిన తరుణం ఆసన్నమయింది. ఈ విషయాన్ని అరిక మంత్రిలోగడనే ఈ సభలో ప్రకటించారు. శ్రీ బలవంత్‌రాయ్ మెహతా అధ్యక్షతన ఈ పరిశీలక సంఘాన్ని ఏర్పరచడానికి ప్రభుత్వం నిశ్చయించిందని కూడా మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి వెల్లడించారు.

"ప్రజలలోను, అధికారవికేంద్రీకరణపథకంక్రింద ప్రదేశ్యతనిధులకువప్పగించినసంస్థలలోనూ పూర్తి విశ్వాసం వుంది ఆంధ్ర ప్రభుత్వం ముందంజవేస్తున్నదని శ్రీ రంగారెడ్డి ఉద్ఘాటించారు

ఈ సంవత్సరం ఏప్రిల్ మొదటి తేదీనాడు 52, అక్టోబరు రెండవ తేదీ (భావూజీ జయంతి)నాడు 26 సమాజాభివృద్ధి [illegible] స్థాపించనున్నట్లు [illegible] ప్రణాళికా మంత్రి వివరించారు.

సమాజాభివృద్ధి కేంద్రాల క్రింద ఇప్పటికి గ్రామీణజనాభాలో 75.03 శాతం పురోగమిస్తున్నారని రాష్ట్రాన్ని 445 బ్లాకులుగా విభజించగా ఇప్పటికి 326 బ్లాకులు పనిచేస్తున్నాయని మిగతావన్ని 1963 అక్టోబరు నాటికి ప్రారంభమై రాష్ట్రంలోని సర్వత్రా తప్ప [illegible] గ్రామాలన్నీ [illegible] పథకం [illegible] సమాజాభివృద్ధి [illegible] పథకం [illegible] ప్రతి [illegible] మంత్రి శ్రీ పిడతల రంగారెడ్డి ఈ దిగువ విధంగా ప్రసంగించారు.

లక్ష్యాలు, దృక్పథం

సమాజ వికాస కార్యక్రమ ప్రధాన లక్ష్యం- ఆయా ప్రాంతాల్లోని జనశక్తిని పౌరక వనరులను పూర్తిగా అభివృద్ధి పరచటం. గ్రామీణ జీవితపు సకల సమస్యలకు తరతమ భేదాలతో సహకార సూత్రాన్ని వర్తింపజేయటం. ఈ సమస్యలను పరిష్కరించుకొనటంలో, అభివృద్ధిని సాధించటంలో పూనిక అనేది ప్రజల్లోంచే పుట్టుకొని రావాల పరపతి వనరులను. సౌకర్యాలను, ఇతర వస్తువులను సమకూర్చుటం ద్వారా ప్రభుత్వం సహాయపడుతుంది.

పంచాయతీ రాజ్యం

పరిపాలనను ప్రజలపై ఆధారపడేటు చేయాలనే ఉద్దేశ్యంతోనూ, ప్రజలకు స్వావలంబనను పెంపొందించాలనే ఉద్దేశ్యంతోనూ పంచాయితీ రాజ్య విధానం ప్రారంభించాము మొదటి ఉద్దేశ్యం చాలావరకు నెరవేరింది ఎందుకంటె కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అధికార యంత్రాంగం ఎప్పటికప్పుడు ప్రజలపై ఆధారపడుతూనేఉంది. ప్రజలు కార్యక్రమాల్లో పాల్గొనటమనేది ప్రధానాంశం. అయినప్పటికి సాంఘిక చైతన్యం సాంఘిక కృషి విషయాల్లో ప్రజల్లోంచే చొరవ పుట్టడంలేదని తెలుస్తున్నది. ఇంకా ఎవరో వారికోసం బైటనుంచి కృషి చేస్తున్నట్టే తోచింది ఈ లోపాన్ని తొలగించటానికి అభివృద్ధి కార్యక్రమాల బాధ్యతను ప్రజా సంస్థలకు అప్పగించడం అవసరం అనిపించింది తత్ఫలితంగా ఆంధ్ర ప్రదేశ్ పరిపాలనా వికేంద్రీకరణ అనే చరిత్రాత్మక కార్యక్రమానికి పూనుకున్నది గ్రామసీమలో పంచాయితీ రాజ్యాన్ని ప్రవేశపెట్టింది ప్రజాస్వామిక వికేంద్రీకరణ విషయం లో అగ్రతాంబూలం మనరాష్ట్రానిదే.

ఆంధ్రప్రదేశ్ పంచాయతీ సమితుల జిల్లా పరిషత్తుల చట్టం 1959 అక్టోబరులో అమలులోకి వచ్చింది. 1959 నవంబరు ఆఖరుకు 235 పంచాయతీ సమితులు ఏర్పాటైనవి అప్పటినుండి ప్రతి ఆరునెలలకు మండలాలు ఒకటవరళలో ప్రవేశించినప్పుడల్లా. వాటికి పంచాయతీ సమితులు ఏర్పాటు చేయబడుతున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 271 పంచాయతీ సమితులు పని చేస్తున్నాయి. మిగతా మండలాన్ని ఒకటవ దశలో ప్రవేశించి, వాటికి సమితులు ఏర్పడేటంతవరకూ, ఈ పరిణామం కొనసాగుతూనే ఉంటుంది.

విలేకరుల సమీక్ష

ఇంకొక విషయం హైదరాబాదు, విజయవాడల్లో పనిచేస్తున్న పన్నెండు మంది పత్రికా రచయితలు రాష్ట్రంలో కాన్ని ప్రాజెక్టులను సందర్శించటానికి తగిన ఏర్పాటు చేయబడినైనారు తమ పర్యటనలో పంచాయతీ సమితి మండలాలను చూశారు వాటి అధ్యక్షులతో, జిల్లా పరిషత్తుల అధ్యక్షులతో మాట్లాడారు. ఈ సంస్థలు చేస్తున్న పనిగురించి తెలుసుకున్నారు.

గ్రామ సహాయకుల శిక్షణ కార్యక్రమం

సమాజ వికాస కార్యక్రమంలో గ్రామస్థులు చురుగ్గా పాలొనటం అవసరం. ఇందుకని మండల సిబ్బంది శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేసి, గ్రామ సహాయకుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించటం జరుగుతోంది. ఇప్పుడు వ్యవసాయానికి సంబంధించిన విషయాల్లో, అనగా వ్యవసాయం, సహకార, పంచాయతీలను గురించి శిక్షణ ఇవ్వబడుతోంది. 1960 సెప్టెంబరు ఆఖరుకు 8,269 శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయబడినై. అప్పటికి శిక్షణపొందిన గ్రామ సహాయకులు పురుషులు 1,40 205 మంది స్త్రీలు-7,824 మంది [illegible] మొత్తం 1,47,029 మంది [illegible] పొందారు.

గ్రామీణ పథకాలు

గ్రామస్థాయిలలో ఆహారోత్పత్తికి పరపతి సౌకర్యాలు కల్పించడానికి కూడా మరోపథకం రాష్ట్రంలో అమల్లో ఉన్నది. గ్రామ స్థాయిలో ప్రతి కుటుంబమూ ఆధారంగా తయారు చేయబడ్డ ప్రణాళిక మూలంగా యీ పథకం క్రింద చిన్న కారు రైతులకూ, చిరకాలం వ్యవసాయంలో ఉన్న వారికి సహాయం అందచేయబడుతుంది ఈ పథకం క్రింద ప్రతి జిల్లాలో ఒక మండలమూ, ఆ మండలంలో పది గ్రామాలూ ఎన్నికచేయబడతవి. ఈ పథకం అనులువరచడానికి ఇవి చాలా అనుకూలమైన గ్రామాలన్న మాట. ప్రధానమైన అవసరాల దృష్ట్యా వ్యవసాయ శాఖ వ్యవసాయ పథకాలను తయారు చేస్తుంది ఈ పథక నిర్వహణ పంచాయతీ సమితులకు అప్పగించబడింది. వ్యవసాయ రంగాల్లో చెప్పుకోదగ్గ మార్పు యీ పథకం తీసుకొస్తుందని ఆశించబడుతున్నది.

గోరంతలు-కొండంతలు

గోరంతలు కొండంతలు చేసి చెప్పటం మనకు మామూలైపోయింది రైళ్లు ఆలస్యమయినా, లేక పోస్టులు వాళ్లు ఉత్తరం ఆలస్యంగా అందజేయటం జరిగినాచాలు వీటితో ప్రజాస్వామ్యమే అపజయం పొందినట్లు విమర్శ పుట్టుకు వస్తుంది ప్రజాస్వామ్య వ్యవస్థ నిర్మాణ దశ ఇంకా వున్నదులలో వుండగానే యీ దృక్పథం బయలుదేరుతుంది. అందులో జరిగిన తప్పొప్పులు, కొట్టి పారవేయదగిన వయినా, ఇప్పుడు అమల్లో వున్న వికేంద్రీకరణం విఫలమయిందనే నిర్ణయానికి ప్రజలను పట్టి దాగితీసే ప్రమాదం వుంది. గనుక ఏ విషయాన్నయినా దాని అసలు స్వరూపాన్ని బట్టి చూడటంచాలా అవసరం. గ్రామం, బ్లాకు, జిల్లా. యీ మూడు స్థాయిలలోని స్వపరిపాలనా సంస్థలు పనిచేస్తున్న తీరును నిష్పాక్షిక దృష్టితో చూస్తే, ఇవి కొంత మంది సృష్టిస్తున్నంత దారుణంగా పనిచేయటం లేదని నిస్సందేహంగా తెలుసుకోవచ్చు అయా విషయాల పరయిన స్వరూపాన్ని అర్థం చేసుకోడానికి మరికొంత సానుభూతులు కలిగి అభివృద్ధికి నిర్మాణాత్మకమైన సూచనలు చేయడం అవసరం వికేంద్రీకరణంలో మనం ఎంతో ముందుకు పోయాం. ఈ సంస్కరణను విజయవంతం చేయటంలో ప్రతి ఒక్కరి సహకారం కావలసి వుంది.

ప్రయివేటు రంగంలో పరిశ్రమల పెంపు

==*==

భారత ప్రభుత్వం అరికట్టదని శ్రీ గోపాలరెడ్డి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 9

వ్యవసాయ ఉత్పత్తుల అభివృద్ధి స్థాయిని పెంచటమే, ఆసియా, దూరప్రాచ్యంలోని యితర ఐదుగు దేశాల నెదుర్కొంటున్న ప్రధాన సమస్య అని ఆసియా, దూరప్రాచ్య దేశాల ఆర్థిక సంఘం 17వ సమావేశంలో భారత పౌరవ్యయాల శాఖ మంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు నేడిక్కడ అన్నారు

ఆసియా ఆర్థికాభివృద్ధి గురించి తిరిగి యీవేళ ప్రారంభమైన చర్చలో పాల్గొని శ్రీ గోపాలరెడ్డి పై విధంగా అన్నారు. వ్యవసాయ సరుకులు ఎగుమతిచేసే దేశాలకు మార్కెటు ధరల ఒడుదుడుకుల వల్ల అత్యంత నష్టం రాగలదు కాబట్టి మార్కెటు ఒడుదుడుకులను వీలైనంతవరకు తగ్గించాలని సూచించారు. బడుగు దేశాల నుంచి పారిశ్రామిక దేశాలకు సరుకుల రవాణాకు ఎలాంటి ఆటంకాలు లేకుండా తొలగించాలి తమ దిగుమతి అవసరాల దృష్ట్యా యీ ఎగుమతులకు వీలైనంత ప్రోత్సాహం యీ ఐదుగు దేశాలకు యివ్వాలని శ్రీ గోపాలరెడ్డి సూచించారు.

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక కాలంలో, ప్రయివేటు రంగంపట్ల భారత ప్రభుత్వం పక్షపాతం చూపిందనీ, విదేశీ మారక ద్రవ్యమును, బాలా మట్టుకు ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలకే వెచ్చించారని పేర్కొన్న ఆర్థిక సంఘం నివేదికలోని అంశాలను శ్రీ రెడ్డి ఖండించారు భారత ఆర్థిక వ్యవస్థలో ఇప్పుడేగాదు, మున్ముందు కూడా ప్రయివేటు రంగానికి సముచిత స్థానం ఉంటుందని శ్రీ గోపాలరెడ్డి అన్నారు. ఉదాహరణకు తృతీయ ప్రణాళికా కాలంలో ప్రయివేటు రంగంలోని పెట్టుబడుల మొత్తం రు 1100 కోట్లని, ప్రభుత్వ రంగంలో పెట్టుబడి రు 1526 కోట్లని శ్రీ గోపాలరెడ్డి వివరించారు.

అటవీశాఖాధికార్ల పత్తిపి

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ నాయకులకు గిరిజనుల విజ్ఞప్తి

భద్రాచలం. మార్చి 9

ఖమ్మంజిల్లా కాంగ్రెస్ కార్యకర్తలు ఇటీవల యీ ప్రాంతంలో పర్యటించారు. జిల్లాపరిషత్తు అధ్యక్షులు శ్రీ జంగం వెంకటరావు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ సిద్ధారెడ్డి కార్యదర్శి శ్రీ హిరాలాల్ మీరియా సహాయ కార్యదర్శి శ్రీ టి వెంకటప్పయ్య మున్నగువారు యీ పర్యటనలో పాల్గొన్నారు.

ఈ సందర్భంలో గిరిజనులంతా అటవీశాఖాధికార్లవల్ల తమకు కలిగిన ఇబ్బందులను తెలియచేశారు.

వివిధ గ్రామాలలోని బోర్డు స్కూలు ఉపాధ్యాయులు తమకు సరిగా నెలజీతాలు ముట్టటంలేదని విన్నవించారు రావలసిన బకాయిలు రావటంలేదని, కొత్తనియామకాల స్కేళ్లు అమలుజరగటంలేదని తెలియచేశారు.

పిచ్చాసుపత్రిలో శాసన సభ్యుల ప్రవేశార్హత ?

("ఆంధ్రభూమి" ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 10

నగరంలో ఏర్పాటు చేయనున్న పిచ్చాసుపత్రిలో శాసన సభ్యులను కూడా చేర్చుకుంటారా (నవ్వులు) అని నేడు విధాన సభలో స్పీకర్ శ్రీ కాళీశ్వరరావు ఆరోగ్యమంత్రి శ్రీ పి. వి. జి రాజును ప్రశ్నించారు.

మంత్రి సమాధానమిస్తూ స్పీకర్ పేర్లు సూచించినట్లయితే చేర్చుకో వచ్చునని అన్నారు.

శ్రీ కె ఎల్ నరసింహారావు (కమ్యూ): చేర్చుకోటానికి మంత్రి అనుమతి అవసరం.

స్పీకర్: "అనుమతి ఇవ్వవలసింది మంత్రికాదు. స్పీకర్ సర్టిఫికేట్ అవసరం" (తిరిగి నవ్వులు)

మద్రాసు హైదరాబాద్ జనతాఎక్స్‌ప్రెస్‌లో సరాసరి పెట్టెలమార్పు

బొంబాయి, మార్చి 10

ఏప్రియల్ 1వ తేది నుంచి అమలులోనికి రానున్న టైంటేబిల్స్ ప్రకారం హైదరాబాదు, మద్రాసుల మధ్యనడిచే జనతా ఎక్స్‌ప్రెస్ బళ్ళకు తగిలిస్తున్న అదనపు పెట్టెలలో కొంత మార్పు జరుగుతుంది.

ప్రస్తుతం రెండుపెట్టెలూ రెండు రాష్ట్రాల రాజధాని నగరాల మధ్య తిరుగుతున్నాయి ఇకముందు ఒక పెట్టె సరాసరి మద్రాసు, హైదరాబాదుల మధ్య తిరుగుతుంది. మరొకటి హైదరాబాదు రేణిగుంటల మధ్యమాత్రమే (నూరూరు మీదుగా) తిరుగుతుంది.

నాగార్జున సాగరు పనిలో మందకొడి

:(0):

కంట్రాక్టర్లకు, ప్రాజెక్టు అధికార్లకు రేట్ల విషయంలో భేదాలు

హైదరాబాదు, మార్చి 9

నాగార్జున సాగరు ప్రాజెక్టుపని మందకొడిగా సాగే ప్రమాదం ఏర్పడింది. కంట్రాక్టర్లకు, ప్రాజెక్టు నిర్వాహకులకు రేట్ల విషయంలో వచ్చిన వివాదం వల్ల ప్రతిష్టంభన ఏర్పడింది.

క్రొత్తపనులు చేపట్టడానికి బహు కొద్ది మంది కంట్రాక్టర్లు ముందుకు వస్తున్నారు. టెండరుకు దరఖాస్తులు పెట్టిన కంట్రాక్టర్లు ప్రాజెక్టు అధికారులు నిర్ణయించిన రేట్లకన్నా ఎక్కువ రేట్లు అడుగుతున్నారు.

కాలవ పని బాగా విజృంభించి సాగవలసిన రోజులివి. 50 వేల మంది కార్మికులు ఇక్కడ పనికి సిద్ధంగా ఉంటారు. కాని ఇప్పుడు కుడి ఎడమకాల్వలపై పనిసాగించటానికి 10 వేల మందికన్నా ఎక్కువ లేదు.

మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలలో పోలిస్తే ఇక్కడిరేట్లు ప్రోత్సాహకరంగాలేవనీ, అందువల్ల కంట్రాక్టరు యీపని సాగించడానికి ఉత్సాహాన్ని కనబరచటం లేదనీ కంట్రాక్టర్లను విచారించగా అన్నారు. పాల్మూరు కార్మికులు బాగా కష్టంలో పనిచేసే బాపతు వారంతా మహారాష్ట్ర, మైసూరు ప్రాంతాలకు తరలిపోతున్నారు కంట్రాక్టర్లు బాలామంది తక్కువ ధరలకు చవకగా అమ్ముడు బోయినట్టుపోయినారని కంట్రాక్టర్లు అంటున్నారు

కంట్రాక్టర్లంతా ఏకమై, రేట్లు ఎక్కువ చేయాలని నాగార్జున సాగరప్రాజెక్టు నిర్వాహకులనుఅడగటానికి నిశ్చయించారు అందువల్లనే ఎన్నిసార్లు టెండర్లు పిలిచినా ఎవరు ముందుకు రావటంలేదు.

బిల్లులుఆలస్యం

దీనికితోడు బిల్లులు చెల్లించటంలో విపరీతమైన ఆలస్యం జరుగుతున్నది ఒక్కొక్కసారి యీ బిల్లులను ఏడాది రెండేండ్లుకూడా తొక్కి పట్టియడంజరుగుతున్నది. బ్యాంకులనుంచీ, యితర వడ్డీ వ్యాపారస్తులనుంచీ అప్పులుతెచ్చి చెల్లించటం వల కంట్రాక్టర్లకు వడ్డీనష్టం కలుగుతున్నది

ఈ కంట్రాక్టర్లంతా కలిసి ప్రభుత్వానికి ఒక హామీ పంపినట్లు తెలుస్తున్నది.

ఎడమకాల్వపై (తెలంగాణా) కొంతపనిని భారత సేవక్ సమాజానికి అప్పగించారు వీరు తమ కప్పగించిన పనిని నిర్వహించటానికి కార్మికులను-పాల్మూరు కార్మికులతో సహా-చేర్చుకొంటున్నట్లు విచారణల వల్ల తెలుస్తున్నది దీనివల్ల సమాజం ఉద్దేశమే దెబ్బతింటున్నది ప్రాజెక్టు అధికారులు వారికి అనేక సదుపాయాలు కూడా కల్పించారు. అయినా వారు తమకు అప్పగించిన పనిని నిర్వహించలేకపోతున్నారు.

విశ్వవిద్యాలయాల్లో ప్రవేశానికి కనీసం వయః పరిమితి

న్యూఢిల్లీ, మార్చి 9

ఈ వేళ రాజ్యసభలో కేంద్ర విద్యా మంత్రి డాక్టరు కె. ఎల్. శ్రీమాలి విశ్వవిద్యాలయాల్లో ప్రవేశ [illegible] వయసు వుండాలని నిర్ణయించిన 17 విశ్వవిద్యాలయాల పేర్లు వెల్లడించారు. వాటిపేర్లు క్రింద ఇవ్వబడినాయి:-

అలహాబాదు, అలిఘర్, ఆంధ్ర, అన్నామలై, బొంబాయి, బెనారసు కలకత్తా, జాదవపూర్, మరట్వాడా, రూర్కీ, సాగర్, శ్రీ వెంకటేశ్వర, సరార్ వల్లభాయ్ పటేలు విశ్వవిద్యాలయ్ విశ్వ భారతి, భారతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సు విశ్వ విద్యాలయాలు.

ఈ వయః పరిమితి నిర్ణయించే విషయంలో ఏదైనా విశ్వ విద్యాలయం అభ్యంతరం చెప్పిందా? అని అడుగగా విద్యా మంత్రి అవునని సమాధానం చెప్పారు.

శ్రీ దేవకీనందన్ నారాయణ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర విద్యా మంత్రి పై సమాచారం తెలియజేశారు.

వేతనాల సంఘం సిఫార్సుల పర్యింపు

గవర్నర్‌కు విశ్వకళాపరిషత్తు వారి విజ్ఞాపన

హైదరాబాదు, మార్చి 10

ఉస్మానియా విశ్వకళా పరిషత్తు కార్మిక సంఘం రాయబార వర్గం ఒకటి శాసన సభ్యుడు శ్రీ జి. వెంకటస్వామి నాయకత్వాన కళాపరిషత్తు చాన్సలర్ రాష్ట్ర గవర్నరు అయిన శ్రీ భీంసేన్ సచార్‌ను కలుసుకుని వేతన సంఘం సిఫారసు చేసిన స్కేళ్లను విశ్వకళాపరిషత్తు సిబ్బందికి కూడా వర్తింప చేయాలని అభ్యర్థించారు. రాయబార వర్గంలో ప్రముఖ కార్మిక నాయకులు శాసన సభ్యులు శ్రీయుతులు టి. అంజయ్య, కె రాజమల్లు ఎం. ఎం. హాషింలతో బాటు కార్మిక సంఘం కార్యదర్శులైన శ్రీయుతులు కె వెంకటేశం, షహబుద్దీన్‌లు కూడా ఉన్నారు.

ఈ కార్మిక సంఘం వారు సమ్మె నోటీసును ఇచ్చిన సంగతి పాఠకులకు విదితమే

చాన్సలర్‌కు వీరొక విజ్ఞాపన పత్రాన్ని కూడా సమర్పించారు.

పంటతెగుళ్ల నిరోధకబిల్లు:

విధాన సభలో ప్రతిపాదన

హైదరాబాదు, మార్చి 10

ఆంధ్ర ప్రదేశ్‌లో పంటలకు పురుగులు, తెగుళ్ళు బాధ పెడ్తుండినప్పుడు, వాటి నిర్మూలన, నిరోధన కార్యక్రమాలు నిరాటంకంగా కొనసాగించే నిలుకోసం తయారైన ఒక బిల్లును నిన్న విధాన సభలో ప్రతిపాదించారు.

పంచాయతీ ఎన్నికలలో ఆరుగురి హత్య

అలిఘర్, మార్చి 8

సకారియా గ్రామంలో పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఆరుగురు వ్యక్తులు కాల్చి చంపబడ్డారు.

ఓడిపోయిన అభ్యర్థులు 25 మంది సాయుధులై గత 6వ తేదీన గెలిచిన అభ్యర్థి గృహంపై దాడి చేశారు తలుపు బద్దలు కొట్టి జబరస్తీగా ఇంటిలో ప్రవేశించి గెలిచిన అభ్యర్థిని అతని ముగ్గురు సోదరులను ఇద్దరు పుత్రులను కాల్చి చంపారు. ఈ అభ్యర్థి చిన్న కొడుకు లిద్దరు పరిసర పొలంలోనికి పారిపొయ్యారని తెలుస్తున్నది.

అస్సాం వ్యవహారాలలో బెంగాల్ జోక్యం

==*==

సుప్రీంకోర్టు అభిప్రాయం తీసుకోనవసరం లేదని వివరణ

షిల్లాంగ్, మార్చి 9

గత జులైలో జరిగిన అస్సాం అల్లరులవిషయమై, పశ్చిమబెంగాలు శాసనసభ గావించిన తీర్మానం, అస్సాంఅంతరంగిక వ్యవహారాలలో ప్రమేయం కల్పించుకొనేదిగా ఉన్నదంటూ, ఆవిషయాన్ని సుప్రీం కోర్టు న్యాయాభిప్రాయానికి పంపవలసినదిగా కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ, అస్సాం అసెంబ్లీ గత అక్టోబర్ 16వ తేదిన తీర్మానంగావించింది ఒక రాష్ట్రవ్యవహారాలలో మరో రాష్ట్రప్రభుత్వం, శాసనసభ జోక్యం కల్గించుకోటానికి వీలులేకుండా నిర్దుష్టమైన అధికారాలు యివ్వాలనిగూడ అస్సాం విధాన సభ ఆ తీర్మానంలో కోరింది.

ఈ విషయమై సుప్రీంకోర్టు న్యాయాభిప్రాయం తీసుకోవలసినంతటి విషయం ఏమీలేదనిని ఆ విషయాన్ని సాకల్యంగావరిశీలించిన దేశీయాంగ మంత్రిత్వశాఖ గత 16వ తేదిన అస్సాంప్రభుత్వానికి వ్రాసింది అలేఖనునేడు అస్సాం విధానసభలో సభాపతి శ్రీ మహేంద్ర మోహన్ చౌదరి చదివి వినిపించారు.

సుప్రీంకోర్టు తాత్కాలిక న్యాయమూర్తి

న్యూఢిల్లీ, మార్చి 9

సుప్రీం కోర్టులో న్యాయమూర్తిగా పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన శ్రీ తిరునల్వేలి లక్ష్మణ సూరి వెంకటరామ అయ్యర్‌ను 1961మార్చి 1వ తేదీనుంచి రెండు నెలల పాటు సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పని చేయవలసిందని భారత రాజ్యాంగంలో 128 వ అధ్యాయపు నిబంధనల క్రింద, రాష్ట్రపతి పూర్వామోదంతోనూ భారత ప్రధాన న్యాయమూర్తి కోరారని దేశీయాంగ మంత్రిత్వశాఖ నిన్న ఒక పత్రికా ప్రకటనలో తెలియ జేసింది.

తాత్కాలిక ఆయుర్వేద వైద్యశాల

==*==

తెనాలితాలూకా, పట్టణ ఆయుర్వేదమండలుల తీర్మానం

తెనాలి, మార్చి 9

తెనాలి తాలూకా పట్టణ ఆయుర్వేద మండలుల సంయుక్త వార్షిక సభలు రేపు తారీకు మధ్యాహ్నం 12 గంటలకు ఆయుర్వేదాచార్య వెంపటి కోటీశ్వరశాస్త్రిగారి అధ్యక్షతను శ్రీ కొమ్మూరి కాశీ విశ్వనాథంగారి భవనంలో జరిగింది.

తాలూకామండలి అధ్యక్షులు శ్రీ మాగంటి వీరరాఘవయ్య నాయుడు స్వాగతం చెప్పారు.

జిల్లా మండలి కార్యదర్శి ప్రకాశ్ చంద్ర శతావధి పరాకస్తావన చేశారు.

జిల్లా మండలి అధ్యక్షులు శ్రీ వేదాంతం శ్రీనివాసాచార్యులు, పండిత గోపాలాచార్యులవారి చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

ఆయుర్వేదాచార్య పండిత వి. టి. వి రామానుజస్వామి హైదరాబాదీ మహానభను ప్రారంభించారు.

"వైద్యకళ" పత్రికాధి పతులు శ్రీ వక్కపట్ల సరిపింపాచార్యులు, కవిరాజ గూడూరు నరసింహాచార్యులు, డాక్టరు ములుగు విశ్వేశ్వరశాస్త్రిగారు వైద్యానికోపన్యాసములొసంగిరి. ఆయుర్వేద అభివృద్ధి కొరకు ప్రయత్నము నిర్వహింపవలసిన కార్యములను గూర్చి సభలో పలువురు వ్యాసంగించిరి.

కీర్తిశేషులు అభినవ నకారదేవ వేజెళ్ళ శ్రీరాములు చౌదరి, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారలు తమ మరణమునకు తమసంతాపమును వ్యక్తపరచుచూ తీర్మానించారు.

ఆసన్నరోగులపై పెంటనే నిషేధము తొలగించవలెననీ, సకల సౌకర్యములతో తాలూకాకొక ఆయుర్వేద వైద్యశాలను స్థాపించవలెననియు, సమాజ వికాస కేంద్రములందును, బ్లాక్ కేంద్రములందును ఆయుర్వేద ఆరోగ్య ప్రచారకులను నియమించవలసినదనియు ప్రభుత్వము వారిని కోరుతూ తీర్మానించ[illegible]

తాలూకా మండ[illegible] శ్రీయుతులు [illegible] గారు [illegible] కార్యదర్శి [illegible] గారు [illegible] కార్యదర్శి [illegible] కైరి.

పట్టణ మండలికి శ్రీయుతులు చావలి రామకోటీశ్వరరావుగారు అధ్యక్షులుగా, వేదాంతం [illegible] గారుపాధ్యక్షులుగా, ఆర్. వి. ఆర్, ఆచార్యగారు ప్రధాన కార్యదర్శిగా, మేమూరి విశ్వనాథ పాలగిరిగారు సంయుక్త కార్యదర్శిగా ఎన్నికైరి.

అల్పాహార విందు తదనంతరం, ఆర్. వి. ఆర్. ఆచార్యగారి వందన సమర్పణతో సభ ముగిసింది.

వేలము నోటీసు

వరంగల్ అటవిక శాఖ 1961 సం పు. 14 తునికి ఆకుల గ్రూపులు మరియు కొట్టబడిన కలపయొక్క వేలము వరంగల్ అటవిక శాఖ ఆక్షన్ హాలులో 15వ మార్చి 1961 నాడు ఉదయము 14గంటలకు జరుగును.

కె. వి. యస్. బాబు,
డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్,
వరంగల్.

టెండరు ప్రకటన

నాగార్జునసాగరం ఆసుపత్రి విజయపురి ఉత్తరం

ఆహార పదార్థాలు, ఇతర వస్తువుల సప్లయి చేయడానికి నల్గొండ జిల్లా, విజయపురి ఉత్తరం హిల్ కాలనీలోని నాగార్జున సాగరం ఆసుపత్రి సూపరింటెండెంటు 25-3-1961 వరకు సీలు వేసిన టెండరను ఆహ్వానిస్తున్నారు. కంట్రాక్టు గడువు 1-4-61 నుండి 31-3-1962 వరకు. టెండరు డాక్యుమెంటు రు. 2.04 నయాపైసలు పోస్టులు ద్వారా పంపినాగాని లేక ప్రత్యక్షంగా పనిచేసే వేళల్లో ఆఫీసు నుంచిగాని పొందవచ్చు. టెండరు 25-3-1961న సాయంత్రం 4 గంటలకు తెరవబడుతవి.

మూలధనం:- రు. 100.00 సెక్యూరిటి డిపాజిటు — రు. 100

యం. రామశేషయ్య.
సూపరింటెండెంటు, నాగార్జునసాగర్ ఆసుపత్రి.

4వ దిగ్విజయ సంయుక్తవారం!
కృష్ణ చిత్ర వారి
* బావ మరదళ్లు *
కృష్ణకుమారి, మాలిని, సూర్యకాంతం,
రమణమూర్తి, సి.ఎస్.ఆర్.
నిర్మాత, దర్శకుడు : పద్మనాభరావు ** సంగీతం : పెండ్యాల
రాహత్ చిత్ర లక్ష్మి
ముషీరాబాద్ సికిందరాబాద్ వరంగల్
ఆటల సమయాలు :2-30, 6-00, 9-30
— సుందర్ పిక్చర్స్ రిలీజ్ —

కళాశాల అధ్యాపకులకు విరాళాల సంఘం స్కేళ్లు

:(0):

రాష్ట్రప్రభుత్వం అమలు జరుపనందుకు పలువురు సభ్యుల విమర్శ

విధాన సభలో నిన్న విద్యా [illegible] నిమిత్తం జరిగిన చర్చలో [illegible] విరాళాల సంఘం సిఫారసు [illegible] కాలాల్లో అమలు జరపనందుకు [illegible] ప్రభుత్వాన్ని విమర్శించారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ సి హెచ్ రాజేశ్వరరావు చర్చను ప్రారంభించారు.

మిగతా రాష్ట్రాలన్నీ, విశ్వకళా పరిషత్తుల విరాళాల సంఘం సిఫారసు చేసిన వేతనాల స్కేళ్లను అమలు పరుస్తూవుంటే మన రాష్ట్రంలో ఈ సిఫారసుల ననుసరించి ప్రభుత్వ, అనుబంధ కళాశాలల అధ్యాపకుల వేతనాలను సవరించే ప్రయత్నం కూడా జరగలేదని సభ్యులు ఆరోపించారు. 1956 నుండే ఈ స్కేళ్లు అమలులో ఉన్నాయి విశ్వకళా పరిషత్తుల విరాళాల సంఘం ఇందుకై 50 శాతం మ్యాచింగ్ విరాళం ఇస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం ఈ విరాళాలను వినియోగించుకోవటం లేదు సంవత్సరానికి రు 10 లక్షలు, మొత్తం రు. 50 లక్షలు కేంద్రం నుండి రాష్ట్రానికి రావలసిన మొత్తాన్ని ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం నష్టపోయింది.

ఇందుకునుబంధించిరెండుమూడు రోజుల్లో ఏదో ఒక నిర్ణయం తీసుకోకపోతే, మరో 28 రోజుల్లో ద్వితీయ ప్రణాళిక అంతం కాబోతున్నది కనుక ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కళాశాలాధ్యాపకులకు విశ్వకళా పరిషత్తు విరాళాల సంఘం సూచించిన స్కేళ్లను పొందే అవకాశం ఎప్పటికి రాదని సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ఇదివల్ల మన విద్యా ప్రమాణాలు మరింత పడిపోగల ప్రమాదం ఉన్నదని సభ్యులు పేర్కొన్నారు.

ధన ప్రగతిని అంకెల గారడి చేసి ప్రదర్శిస్తే చాలదని. నాణ్యతలో ప్రగతిని ప్రమాణాలలో ప్రగతిని వాస్తవంగా సాధించినప్పుడే ప్రగతి సార్థకమౌతుందని శ్రీ నాగేశ్వరరావు అన్నారు.

విద్యావేత్తలు వాస్తవ పరిస్థితులను అవగాహన చేసుకుని, ఉన్నత ప్రమాణాలు నెలకొల్పడానికి ప్రయత్నించాలి.

విద్యా నలమో నమాలను నియమించేప్పుడు ప్రతి పదాన్ని తోసి పుచ్చరాదని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

పరీక్షలో ఉత్తీర్ణులు కావడానికి కావలసిన కనీస మార్కులను నూటికి 45 కు పెంచాలని ఆయన సూచించారు.

ప్రణాళికలో విద్యా పద్దుకు చాలా మొత్తం కేటాయించాలని కాంగ్రెసు సభ్యుడు శ్రీ గోపాలరావు ఎర్ర